# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 67 మంగళవారం 25 ఏప్రిల్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-





# 17,000 కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**మధ్య ప్రదేశ్**

పంచాయతీ రాజ్ జాతీయ దినం సందర్భం లో మధ్య ప్రదేశ్ లోని రీవా లో జరిగిన కార్యక్రమం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. దాదాపు గా 17,000 కోట్ల రూపాయల విలువ కలిగినటువంటి ప్రాజెక్టుల కు ఆయన శంకుస్థాపన చేయడం తో పాటుగా వాటిని దేశ ప్రజల కు అంకితం ఇచ్చారు విద్యవాసిని మాత కు మరియు ధైర్య సాహసాల గడ్డ కు ప్రధాన మంత్రి ప్రణామాన్ని ఆచరించి జనసమూహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తన ఇంతకు ముందటి సందర్శనల ను మరియు స్థానిక ప్రజల ఆప్యాయత ను ఆయన స్మరించుకొన్నారు. దేశవ్యాప్తం గా 30 లక్షల కు పైగా పంచాయతీ ప్రతినిధులు వర్చువల్ మాధ్యం ద్వారా ఈ కార్యక్రమం లో పాలుపంచుకోవడాన్ని ప్రధాన మంత్రి గమనించి, అది భారతదేశ ప్రజాస్వామ్యం యొక్క ధైర్యయుక్త చిత్రాన్ని ఆవిష్కరించిందన్నారు. ఇక్కడ కు విచ్చేసిన ప్రతి ఒక్క వ్యక్తి తాలూకు పని పరిధి వేరు వేరు గా ఉండవచ్చు గాని ప్రతి ఒక్కరు దేశాని కి సేవలు అందిస్తుంచడం ద్వారా పౌరుల కు సేవ చేయాలనే ఉమ్మడి లక్ష్యం కోసమే పాటుపడుతున్నారని ఆయన అన్నారు. పల్లెల కు మరియు పేదల కు ప్రభుత్వం అమలుజరప తలపెట్టిన పథకాల ను పంచాయతీ లు పూర్తి సమర్పణ భావం తో సాకారం చేస్తుండడం పట్ల ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పంచాయతీ స్థాయి లో సార్వజనిక సేకరణ నిమిత్తం ఇ-గ్రామ్ స్వరాజ్, ఇంకా జిఇఎమ్ పోర్టల్ ఏర్పాటు ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, అది పంచాయతీ ల పనితీరు ను సులభతరం చేస్తుందన్నారు. 35 లక్షల స్వామిత్వ సంపత్తి కార్డుల పంపిణీ ని గురించి మరియు మధ్య ప్రదేశ్ అభివృద్ధి కి గాను 17,000 వేల కోట్ల రూపాయల విలువైన రేల్ వే స్, గృహ నిర్మాణం, నీరు మరియు ఉద్యోగ కల్పన సంబంధి పథకాల ను గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

స్వాతంత్ర్యం తాలూకు అమృత కాలం లో, అభివృద్ధి చెందినటువంటి ఒక

02

## ఒకే ఒక్క నిర్ణయం

# సూడాన్ అతలాకుతలం



**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

ఒకే ఒక్క నిర్ణయం.. జీవితాన్ని మార్చేస్తుందని అంటారు. అలానే.. ఒకే ఒక్క నిర్ణయం ఇప్పుడు ఆఫ్రికా ఖండం లోని అతి పెద్దదేశంగా పరిగణిస్తున్న సూడాన్ను అతలాకుతలం చేస్తోంది. 2021లో చోటు చేసుకున్న రాజకీయ పరమైన కారణాలతో ప్రభుత్వాన్ని కూల్చేసిన సైన్యం.. నియంతృత్వ పాలనను సాగిస్తోంది. అయినా.. ప్రజల నుంచి ఎలాంటి తిరుగుబాటు రాలేదు. అన్నీ బాగానే సర్దుకుపోతున్నాయి. అయితే.. అనూహ్యంగా సైనిక పాలకులు తీసుకున్న నిర్ణయం.. ఇప్పుడు దేశాన్ని ఛిన్నాభిన్నం చేయడం తోపాటు.. రోజుకు కొన్ని వందల మంది మృతి చెందే పరిస్థితి వచ్చింది. సూడాన్లో సైన్యం ఒక కీలక భాగం. అదే సమయంలో పారామిలిటరీ

02




## ఏపీ- ఒడిశా రహదారి కార్పొరేషన్ల మధ్య ఒప్పందం

**అమరావతి:**

ఏపీ-ఒడిశా రహదారి కార్పొరేషన్ల మధ్య మొదటి అనుబంధ పరస్పర అంగీకార ఒప్పందం కుదిరింది. గత ఒప్పందాలకు అనుబంధంగా రెండు కార్పొరేషన్లూ పరస్పర రవాణా అంగీకార ఒప్పందానికి వచ్చాయి. ఈ మేరకు ఏపీలో 25,383కి.మీ మేర స్టేజ్ క్యారియర్లుగా తిప్పేందుకు ఒడిశాకు.. ఒడిశా రాష్ట్రంలో 25,644 కి.మీ మేర స్టేజ్ క్యారియర్లుగా తిప్పేందుకు ఏపీకి అవకాశం కలుగుతుంది. పరస్పరం ఖరారైన రూట్లలోనే ఇరు రాష్ట్రాల వాహనాలు తిరగను న్నాయి. బస్సుల వారీగా రూట్ పర్మిట్లు జారీ

02

# భారతీయులకే 10 లక్షల వీసాలు

**న్యూయార్క్ :**




వీసాల విషయంలో ఇన్నాళ్లు ఉన్న సమస్యల్ని పరిష్కరిస్తోంది అగ్రరాజ్యం. ముఖ్యంగా భారతీయులకు వీసాలు జారీ చేయడంలో జాప్యం జరుగుతోందని గుర్తించిన అధికారులు ఆ గడువుని తగ్గించే పనిలో పడ్డారు. ఇప్పటికే అమెరికా ఈ విషయంలో హామీ కూడా ఇచ్చింది. ఇప్పుడు కొత్తగా మరో కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాదిలో భారతీయులకు దాదాపు 10 లక్షలకు పైగా వీసాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. స్టూడెంట్ వీసాలు ఇవ్వడంలో ఇకపై ఎలాంటి ఆలస్యం ఉండకుండా చూస్తోంది బైడెన్ యంత్రాంగం. పీటీఐకి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అమెరికాకు చెందిన ఓ ప్రతినిధి ఈ విషయం వెల్లడించారు. ఊ-1ః తో ఒ వీసాలకూ ప్రయారిటీ ఇస్తామని చెప్పారు. ఐటీ ఉద్యోగులకు కీలకమైన వీసాలు ఎక్కువగా జారీ చేయడం వల్ల ప్రొడక్టివిటీ పెరుగుతుందని భావిస్తోంది అగ్రరాజ్యం. ఊ-1ః..ఓ నాన్ ఇమిగ్రెంట్ వీసా. అమెరికన్ కంపెనీలు విదేశాల్లోని ఉద్యోగులను రప్పించు కోవాలంటే ఈ వీసాలు తప్పనిసరి. టెక్నికల్ స్కిల్స్ ఉన్న వాళ్లకే ప్రాధాన్యత నిస్తారు. భారత్ నుంచే కాకుండా చైనాకు చెందిన సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్‌ని కూడా అమెరికన్ కంపెనీలు భారీ సంఖ్యలో నియమించుకుంటున్నాయి. నిజం చెప్పాలంటే...అమెరికాలో స్థానికంగా ఉన్న ప్రొఫెషనల్స్ కన్నా భారత్, చైనా నుంచి వచ్చిన వాళ్లే ఎక్కువగా

02

# నాకు వ్యక్తిగత స్వేచ్ఛ లేదా..?

**నేను ఏమైనా క్రిమినల్ నా..? హంతకురాలినా?**

**“నేను ధర్నాకు పోలేదు. ముట్టడి అని పిలుపు నివ్వలేదు.**

**నన్ను బయటకు పోనివ్వకుండా పోలీసులు ఎందుకు అడ్డుకుంటారు..?**

**హైదరాబాద్**

సిట్ కార్యాలయానికి తాను ఒక్కదాన్నే వెళ్ళాలని అనుకున్నానని

02



# ముగిసిన వైఎస్ భాస్కర్ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డిల కస్టడీ

**కోర్టు నుంచి చంచల్‌గూడ జైలుకు తరలింపు**

**హైదరాబాద్ :**





మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అరెస్టయిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డిల సీబీఐ కస్టడీ ముగిసింది. అనంతరం సీబీఐ కోర్టు నుంచి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇవాళ మధ్యాహ్నం ఇద్దర్నీ నాంపల్లిలోని సీబీఐ కోర్టులో మెజిస్ట్రేట్ ముందు అధికారులు హాజరుపరిచారు. ఈ నెల 26 వరకు ఉదయ్‌కు.. 29 వరకు వైఎస్ భాస్కర్‌రెడ్డికి సీబీఐ కోర్టు రిమాండ్‌ను విధించింది. కోర్టు ఆదేశాలతో భాస్కర్ రెడ్డి, ఉదయ్ రెడ్డిలను హైదరాబాద్ లోని చంచల్‌గూడ జైలుకు అధికారులు తరలిం చారు. ఇరువుర్నీ చంచల్‌గూడ జైలు అధికారులకు సీబీఐ అప్పగిం చింది. నేడు కస్టడీ విచారణ చివరి రోజు కావడంతో భాస్కర్ రెడ్డిని చూడటానికి కడప నుంచి కార్యకర్తలు, అభిమానులు కోర్టు

02

# 17,000 కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి)

భారతదేశాన్ని ఆవిష్కరించాలి అనే స్వప్నాన్ని సాకారం చేసే దిశ లో ప్రతి ఒక్క పౌరుడు/పౌరురాలు అత్యంత సమర్పణ భావం తో శ్రమిస్తున్నారని ప్రధాన మంత్రి అన్నారు. అభివృద్ధి చెందినటువంటి ఒక దేశాన్ని నిర్మించడం కోసం భారతదేశం లోని గ్రామాల లో సామాజిక వ్యవస్థ ను, ఆర్థిక వ్యవస్థ ను మరియు పంచాయతీ రాజ్ వ్యవస్థ ను అభివృద్ధి పరచడాని కి ప్రాముఖ్యాన్ని ఇవ్వవలసి ఉంటుందని ఆయన నొక్కిచెప్తూ, పంచాయతీ ల పై భేదభావాన్ని ప్రదర్శించిన మునుపటి ప్రభుత్వాల కు భిన్నం గా ఒక బలమైన వ్యవస్థ ను ఏర్పాటు చేయడం తో పాటుగా దాని పరిధి ని విస్తరింప జేయడాని కి కూడానున వర్తమాన ప్రభుత్వం అలుపెరుగక కృషి చేస్తోందన్నారు. 2014 వ సంవత్సరాని కంటే క్రితం ఇదివరకటి ప్రభుత్వాల కృషి లో లోపాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఆర్థిక సంఘం 70,000 కోట్ల కంటే తక్కువ మొత్తాన్ని మంజూరు చేసింది, దేశం యొక్క సువిశాలత్వాన్ని లెక్క లోకి తీసుకొన్నప్పుడు అది చాలా చిన్న మొత్తం, అయితే 2014 వ సంవత్సరం తరువాత ఈ గ్రాంటు ను 2 లక్షల కోట్ల కు పైచిలుకు కు పెంచడం జరిగిందని తెలియ జేశారు. 2014 వ సంవత్సరం కంటే క్రిందటి దశాబ్ద కాలం లో కేవలం 6,000 పంచాయతీ భవనాల ను నిర్మించడం జరగగా, వర్తమాన ప్రభుత్వం గడచిన 8 సంవత్సరాల లో 30,000కు పైగా పంచాయతీ భవనాల ను నిర్మించిందని ఆయన తెలియ జేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత 2 లక్షల కు పైగా గ్రామ పంచాయతీ లకు ఆప్టికల్ ఫైబర్ కనెక్టివిటీ లభించిందని, అంతకు పూర్వం ఈ ఆప్టికల్ ఫైబర్ సదుపాయం జతపడ్డ గ్రామ పంచాయతీలు 70 కి లోపే ఉండేవని కూడా ఆయన వెల్లడించారు. భారతదేశాని కి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఇదివరకటి ప్రభుత్వాలు, ప్రస్తుత పంచాయతీ రాజ్ వ్యవస్థ పట్ల విశ్వాస లోపాన్ని కలిగివుండేవని కూడా ఆయన అన్నారు. 'భారతదేశం పల్లెల లోనే మనుగడ సాగిస్తుంద'ని చెప్పిన గాంధీ మహాత్ముని పలుకుల ను ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, ఇదివరకటి హయాం ఆయన ఆదర్శాల పట్ల కనబరచిన శ్రద్ధ ఎంత మాత్రం లెక్క లోకి రాదని, తత్ఫలితం గా పంచాయతీ రాజ్ కొన్ని దశాబ్దుల తరబడి నిర్లక్ష్యాని కి లోనైందన్నారు. ప్రస్తుతం పంచాయతీ లు బారతదేశం యొక్క అభివృద్ధి కి ప్రాణవాయువు గా ఉన్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. "పంచాయతీ లు సమర్థం గా కృషి చేయడాని కి గ్రామ పంచాయత్ వికాస్ యోజన తోడ్పడుతోంది'ని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. గ్రామాల కు మరియు నగరాల కు మధ్య అంతరాన్ని భర్తీ చేయడాని కి ప్రభుత్వం నిర్విరామం గా కృషి చేస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. డిజిటల్ రెవటూశన్ తో ముడిపడ్డ ప్రస్తుత కాలం లో పంచాయతీల ను స్మార్ట్ గా తీర్చిదిద్దడం జరుగుతోంది. పంచాయతీ లు చేపట్టే ప్రాజెక్టుల లో సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం జరుగుతోందని ఆయన వివరించారు. అమృత్ సరోవర్ అభియాన్ లో భాగం గా స్థలాల ఎంపిక తో పాటు ప్రాజెక్టు ను పూర్తి చేయడం వంటి అంశాలు అన్నీ కూడా సాంకేతిక విజ్ఞానం యొక్క అండదండల ను తీసుకొని ముందుకు పోతున్న విషయాన్ని ఒక ఉదాహరణ గా ప్రధాన మంత్రి పేర్కొన్నారు. పంచాయతీ స్థాయి లో సార్వజనిక సేకరణ నిమిత్తం జిఇఎమ్ (%+వవీ%) పోర్టల్ ను ఉపయోగించుకోవడం అనేది పంచాయతీల కు సేకరణ ను సులభం గా మరియు పారదర్శకమైంది గా మార్చివేయనుందని ఆయన అన్నారు. స్థానిక కుటీర పరిశ్రమ లు వాటి అమ్మకాల కు గాను ఒక బలమైన బాట ను కనుగొన గలుగుతాయని ప్రధాన మంత్రి అన్నారు.

పిఎమ్ స్వామిత్వ పథకం లో సాంకేతిక విజ్ఞానం యొక్క ప్రయోజనాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడారు. ఈ పథకం పల్లెల లో సంపత్తి హక్కుల రూపురేఖల ను మార్చివేస్తోంది. వివాదాల ను మరియు వ్యాజ్యాల ను తగ్గిస్తోందని ఆయన తెలియ జేశారు. డ్రోన్ సంబంధి సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల ఎటువంటి పక్షపాతాని కి తావు లేని విధం గా సంపత్తి దస్తావేజు పత్రాలు ప్రజల కు లభించే అవకాశం ఏర్పడుతోందని ఆయన అన్నారు. దేశం లోని 75 వేల పల్లెల లో సంపత్తి కార్డు సంబంధిత పనులు పూర్తి అయ్యాయి అని ఆయన తెలియ జేశారు. ఈ దిశ లో మంచి పని ని చేసినందుకు మధ్య ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు.

ఛింద్ వాడా అభివృద్ధి విషయం లో అలక్ష్యాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, తప్పు ను కొన్ని రాజకీయ పక్షాల యొక్క ఆలోచన విధానం పై మోపారు. స్వాతంత్ర్యం అనంతర కాలం లో గ్రామీణ ప్రాంతాల మౌలిక అవసరాల ను ఉపేక్షించడం ద్వారా పాలక పక్షాలు పల్లెల్లోని పేద ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేశాయని ఆయన అన్నారు.

# ఒకే ఒక్క నిర్ణయం

## సూడాన్ అతలాకుతలం

(మొదటిపేజీ తరువాయి)

సపోర్ట్ రాపిడ్ ఫోర్స్(పీఎస్ ఆర్ ఎఫ్) మరో భాగం. అయితే.. సైన్యానికి ఉన్న బాధ్యతలు.. బరువు.. రాపిడ్ ఫోర్స్కులేదు. అదేవిధంగా రిటైర్మెంట్ విషయంలోనూ రాపిడ్ ఫోర్స్కు వెసులుబాటు ఉంది. అయితే.. అనూహ్యంగా స్థానిక సైనిక నాయకత్వం.. ఈ రాపిడ్ ఫోర్స్ను కూడా సైన్యంలో కలిపేస్తామని ప్రకటించింది. అంతే! ఈ నిర్ణయం తీసుకున్న దరిమిలా.. సైనికులతోనే రాపిడ్ ఫోర్స్ కు వివాదం తలెత్తింది. దీంతో ఇరు పక్షాలు కూడా ఆదిపత్యం కోసం పోరాడుకుంటున్నాయి. ఈ పోరు కూడా ఎక్కడో కాకుండా.. జనారణ్యంలోనే సాగుతుండడం గమనార్హం. ఫలితంగా గత వారం రోజులుగా రోజు రోజుకు మృతుల సంఖ్య పెరుగుతోంది. మానవ ఆవాసాలు కార్యాలయాలు ఆసుపత్రులే లక్ష్యంగా ఇరు వర్గాలు కూడా మారణ కాండను కొనసాగి స్తున్నాయి. ఈ దాడుల్లో చిన్నారులు ఎక్కువగా మృతి చెందుతున్నారని ఐక్యరాజ్య సమితిలోని యూనిసెఫ్ విభాగం ఆందోళన వ్యక్తంచేసింది. అంతర్యుద్ధంగా అభివర్ణించిన ఈ పోరులో ఇరు పక్షాలు బలంగా పోరాడుతుం డడంతో గగన తలాన్ని సైతం నిలిపివేశారు. ఫలితంగా ప్రపంచ దేశాల ప్రజలను తరలించేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఎక్కడుంది.. సూడాన్ సూడాన్ అధికారిక నామం.. రిపబ్లిక్ ఆఫ్ సూడాన్. ఈశాన్య ఆఫ్రికాలో( ఆఫ్రికా ఖండం)లోనే అతిపెద్ద దేశం. అరబ్ ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా భావిస్తారు. 2016లో దేశ జనసంఖ్య 3 కోట్ల 90 లక్షల మంది. అంటే.. మనదేశంలోని రెండు ఈశాన్య రాష్ట్రాలను కలిపితే అంతన్నమాట. సుడానులో ఇస్లాం మతం ఆధిక్యతలో ఉంది. 2011 నుండి కార్డోఫను బ్లూ నైలు ప్రాంతాలు మతకలహాలకు కేంద్రంగా ఉన్నాయి. 2021లో ప్రభుత్వాన్ని కూలదోసిన సైన్యం అధికారం చేపట్టింది.

# ఏపీ- ఒడిశా రహదారి కార్పొరేషన్ల మధ్య ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవాలని ఇరు పక్షాల అధికారులు నిర్ణయించారు. రెండు రాష్ట్రాల్లో తిరిగే బస్సులకు తెలుగు-ఒడియా-ఆంగ్లంలో బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో బస్సులకు తాత్కాలిక స్టేజ్ క్యారియర్ అనుమతి కల్పించారు. ఒప్పందం ప్రకారం ఒడిశాలో 20 రూట్లలో ఏపీఎస్ఆర్టీసీ బస్సులు నడపగా ..ఏపీలోని 24 రూట్లలో ఒడిశా ఆర్టీసీ బస్సులు తిరగనున్నాయి.

# నాకు వ్యక్తిగత స్వేచ్ఛ లేదా..?

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల వెల్లడించారు. సిట్ అధికారిని కలిసి టీఎస్‌పీఎస్సీ దర్యాప్తు మీద వినతి పత్రం ఇవ్వాలని అనుకున్నానని తెలిపారు. కేసు దర్యాప్తు జరుగుతున్నప్పుడు తమ అనుమానాలను అధికారికి చెప్పడం భాధ్యతగా ఫీలయ్యానని అన్నారు. సిట్ ఆఫీస్ కి వెళ్ళడానికిఎవరికీ చెప్పి వెళ్లాల్సిన అవసరం లేదని షర్మిల తెలిపారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. "నేను ధర్నాకు పోలేదు. ముట్టడి అని పిలుపు నివ్వలేదు. నన్ను బయటకు పోనివ్వకుండా పోలీసులు ఎందుకు అడ్డుకుంటారు..? నేను ఏమైనా క్రిమినల్ నా..? హంతకురాలినా? నాకు వ్యక్తిగత స్వేచ్ఛ లేదా..? నా ఇంటి చుట్టూ వందలాది మంది పోలీసుల పహారా ఎందుకు..? పోలీసులు నాపై దురుసు ప్రవర్తనకి దిగారు. నా దారిన నేను వెళ్తుంటే అడ్డుపడ్డారు. నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. నా మీద పడితే నేను భరించాలా..? నా రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవడం నా భాధ్యత. ఒక మహిళను పురుష పోలీసులు ఎలా అడ్డుకుంటారు..?" అని ప్రశ్నించారు.

## అసలేం జరిగిందంటే..

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంలో సిట్) అధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చేందుకు బయలు దేరిన ఆమెను పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తతగా మారింది. లోటస్ పాండ్ వద్ద షర్మిల కారు ఎక్కే సమయంలో అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులపై షర్మిల చేయి చేసుకున్నారు. ఈ క్రమంలో షర్మిలకు పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు అడ్డుకోవడంతో షర్మిల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ వ్యవహారంలో సోమవారం సిట్ అధికారులకు మెమొరాండం ఇవ్వాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల భావించారు. అందులో భాగంగా ఇవాళ ఉదయం 10:30 గంటలకు లోటస్ పాండ్‌లోని పార్టీ కార్యాలయం నుంచి షర్మిల బయలుదేరుతుండగా పోలీసులు ఒక్కసారిగా పార్టీ కార్యాలయాన్ని ముట్టడించారు. బయటకు వెళ్లేందుకు అనుమతిలేదని ఆమెను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే షర్మిల పోలీసులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా పోలీసులు వినిపించుకోలేదు. ఒక పార్టీ అధ్యక్షురాలిపట్ల పోలీసుల తీరు సరిగా లేదని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా కానిస్టేబుళ్లను పెట్టలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఆమెను తోసివేసే ప్రయత్నం చేయడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన షర్మిల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తన తప్పులేకపోయినా పోలీసులు తనపై ప్రవర్తించిన తీరుకు నిరసనగా రోడ్డుపై బైఠాయించారు. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విధుల్లో ఉన్న ఎస్ఐ, కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్నందుకు షర్మిలపై ఐపీసీ 330, 353 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా ఈ ఘటనపై వైఎస్సార్‌టీపీ నేతలు హైకోర్టును ఆశ్రయించారు.

## వైఎస్ షర్మిలపై కేసు

విధినిర్వహణలో ఉన్న పోలీసులపై చేయి చేసుకున్న వైతెపా అధ్యక్షురాలు షర్మిలతో సహా మరో ఇద్దరిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. విధుల్లో ఉన్న ఎస్సై, కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్న సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఏ1 గా వైఎస్ షర్మిల, ఎ2గా కారు డ్రైవర్ బాలు , ఏ3 గా మరో డ్రైవర్ జాకబ్‌ల పేర్లు నమోదు చేశారు. బాలును అరెస్టు చేయగా.. మరో డ్రైవర్ జాకబ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సిట్ కార్యాలయాన్ని ముట్టడించిన తర్వాత 'టీ సేవ్' నిరాహార దీక్షలో భాగంగా.. ప్రతిపక్ష పార్టీల నేతలను కలిసి మద్దతు కోరాలని వైఎస్ షర్మిల నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం ఇంటి నుంచి షర్మిల బయలుదేరుతుండగా.. పోలీసులు భారీ ఎత్తున మోహరించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, ఆమెకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తన పనుల మీద బయటకు వెళు ంటే ఎందుకు అడ్డకుంటున్నారంటూ ఆమె పోలీసులను ప్రశ్నించారు. బయటకు వెళ్తుండగా అడ్డుకున్న బంజారాహిల్స్ ఎస్సై రవీందర్‌తోపాటు.. మహిళా కానిస్టేబుల్‌పై షర్మిల చేయి చేసుకున్నారు. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేసి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. షర్మిల చేయి చేసుకున్న ఇద్దరు పోలీసులు.. బంజారాహిల్స్ పీఎస్‌లో పని చేస్తుండటంతో.. అక్కడే కేసు నమోదు చేశారు. మరోవైపు షర్మిల అరెస్టు విషయం తెలుసుకున్న ఆమె తల్లి విజయమ్మ.. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. పోలీసులు అడ్డుకోవడంతో ఆమె కూడా అక్కడున్న పోలీసులపై చేయి చేసుకున్నారు. దీంతో ఆమెకు నచ్చజెప్పిన పోలీసు అధికారులు అక్కడి నుంచి పంపించి వేశారు.

## తీర్పు రిజర్వ్ చేసిన నాంపల్లి కోర్టు

వైఎస్ షర్మిలను అరెస్టు చేసిన పోలీసులు గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. పోలీసుల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటలూ పని చేస్తారని, అలాంటి వారిపై చేయి చేసుకోవడం వల్ల సమాజానికి తప్పుడు సందేశం వెళ్తుందని అన్నారు. షర్మిల తన కారు డ్రైవర్‌ను వేగంగా పోనివ్వాలని చెప్పారని, ఈ క్రమంలో ఓ పోలీస్ కానిస్టేబుల్‌కు కాలికి గాయాలయ్యాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మరో మహిళా కానిస్టేబుల్‌తోపాటు, ఎస్సై పైనా షర్మిల చేయి చేసుకున్నారని కోర్టుకు వివరించారు.

షర్మిల తరఫు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా షర్మిలను అడ్డుకున్నారని అన్నారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. షర్మిలను పోలీసులు బయటకి అనుమతించడం లేదని,పోలీసులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. ఓ ఎస్సై తనను చేతితో తాకే ప్రయత్నం చేశారని షర్మిల కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. 'చాలా మంది పోలీసులు తనను అడ్డుకొని చేయి విరిచే ప్రయత్నం చేశారు. నన్ను కొట్టారు. ఈ క్రమంలో నేను వాళ్లను తోసేశాను' అని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

# భారతీయులకే 10 లక్షల వీసాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉంటారు. అందుకే...ఈ వీసాలకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తోంది అమెరికా. "ఈ ఏడాదిలో 10 లక్షలకు పైగా వీసాలు జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. స్టూడెంట్ వీసాలు, నాన్ ఇమిగ్రెంట్ వీసాల హిస్టరీలోనే ఇదో రికార్డు కానుంది. ఈ విషయంలో మేం చాలా కమిటెడ్‌గా ఉన్నాం."వీసాల వెయిటింగ్ పీరియడ్ ఎక్కువగా ఉండటం వల్ల చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తొలిసారి వీసాలు అప్లై చేసుకునే వారికి మరింత సమస్యగా మారింది. బిజినెస్ (ః1), టూరిస్ట్ (ః2) వీసాల విషయంలోనూ ఇదే పరిస్థితి. అమెరికాకు వస్తున్న విద్యార్థుల సంఖ్యాపరంగా చూస్తే...ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. వీసా వెయిటింగ్ పీరియడ్‌ను ఇకపై 60 రోజుల కన్నా తక్కువగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు అమెరికా చెబుతోంది. అమెరికా, ఇండియన్ ఎకానమీకి సంబంధించిన అంశం కనుక...రెండు దేశాలూ దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు సమాచారం. స్టూడెంట్ వీసాల ప్రాసెసింగ్ ఫీ పెంచుతున్నట్టు ఇప్పటికే అమెరికా ప్రకటించింది. యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ అధికారికంగా వెల్లడించింది. నాన్ ఇమిగ్రెంట్ వీసాల అప్లికేషన్ ఫీజు పెంచడం వల్ల అమెరికాకు వెళ్లాలనుకునే వారికి ఆ మేరకు ఖర్చు పెరగనుంది. ఈ ఏడాది మే 30 నుంచి పెంచిన ప్రాసెసింగ్ ఫీ అమల్లోకి వస్తుందని వెల్లడించింది అగ్రరాజ్యం. విజిటర్, టూరిస్ట్, బిజినెస్, స్టూడెంట్, ఎక్స్‌ఛేంజ్ విజిటర్ వీసాలన్నింటికీ ఇది అమలు కానుంది. 2022 అక్టోబర్ 1 నుంచి వీసా అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లందరికీ ఈ పెంచిన ఫీలు అమలవుతాయని వెల్లడించింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకూ ఇది అమలు కానుంది. పిటిషన్ బేస్డ్ నాన్ ఇమిగ్రెంట్ వీసాల ప్రాసెసింగ్ ఫీ కూడా పెరగనుంది.

# ముగిసిన వైఎస్ భాస్కర్ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డిల కస్టడీ

(మొదటిపేజీ తరువాయి)

దగ్గరికి చేరుకున్నారు. భాస్కర్‌రెడ్డిని కారులో జైలుకు తరలిస్తుండగా 'సార్.. సార్..' అంటూ అరవగా అభివాదం చేస్తూ ఆయన వెళ్లిపోయారు. ఇవాళ ఉదయం నుంచీ అనుచరులు, కార్యకర్తలు కోర్టు దగ్గరే ఉన్నారు. ఆరు రోజుల పాటు ఏం జరిగింది..?

కాగా.. ఇప్పటివరకూ ఇద్దర్నీ 6 రోజులపాటు సీబీఐ కోర్టు కస్టడీకి ఇచ్చింది. ఆరు రోజులపాటు రోజుకు ఆరు గంటల చొప్పున ఈ ఇద్దర్నీ సీబీఐ అధికారులు విచారించారు. ముఖ్యంగా వైఎస్ వివేకా హత్య కేసులో అధారాల చెరిపివేత కుట్రకోణంపై సీబీఐ ఆరా తీసింది. ఈ కేసు దర్యాప్తును ఓ కొలిక్కి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఈ ఇద్దరి నుంచి సీబీఐ రాబట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విచారణలో పలు కీలక విషయాలను రాబట్టిన సీబీఐ మరోసారి ఈ ఇద్దర్నీ కస్టడీకి ఇస్తే మరికొన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని.. నాంపల్లి సీబీఐ కోర్టును సీబీఐ తరఫు లాయర్ కోరగా.. భాస్కర్ రెడ్డి, ఉదయ్‌లను కస్టడీకి ఇచ్చింది. నాటి నుంచి 6 రోజుల కస్టడీకి తీసుకున్న సీబీఐ.. ఇరువుర్నీ కలిపి విచారించి కీలక విషయాలను రాబట్టినట్లుగా సమాచారం.

# జేఈఈ మెయిన్ ఫైనల్ కీ విడుదల

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

జేఈఈ మెయిన్‌సెషన్ 2 పరీక్ష ఫైనల్ ప్రొవిజినల్ సమాధానాల కీ విడుదలైంది. ఏ క్షణమైనా పరీక్ష ఫలితాలను జాతీయ పరీక్షల సంస్థ విడుదల చేసే అవకాశం ఉంది. ఏప్రిల్ 6 నుంచి 15 వరకు JEE Main Session`2 పరీక్ష జరగ్గా.. 9లక్షల మందికి పైగా విద్యార్థులు రాశారు. ఇటీవల ప్రాథమిక కీని విడుదల చేసిన అధికారులు.. ఏప్రిల్ 21వరకు అభ్యంతరాలు స్వీకరించిన విషయం తెలిసిందే. అభ్యంతరాలను పరిశీలించిన ఎన్‌టీఏ అధికారులు తాజాగా తుది సమాధానాల కీని విడుదల చేశారు. మరోవైపు, ఈరోజు జేఈఈ




మెయిన్ సెషన్ 2 పరీక్ష ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అయితే, ఇప్పటివరకు ఫలితాల విడుదల తేదీపై ఎన్‌టీఏ అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదు.

# 12 గంటల పనివేళలపై.. స్టాలిన్ వెనక్కి..?

**చెన్నై:**

ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల్లో ఉద్యోగుల పనివేళలను రోజుకు 12 గంటలకు పెంచుతూ తమిళనాడు ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపింది. దీనిపై పెద్ద ఎత్తున ఆందోళనలు, విమర్శలు వెల్లువెత్తడంతో స్టాలిన్ సర్కారు వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పరిశ్రమల చట్టంలో సవరణలు చేస్తూ తీసుకొచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సోమవారం సాయంత్రం తన మిత్రపక్షాలతో సమావేశమై దీనిపై చర్చించనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల్లో వారంలోని మొత్తం పనివేళల్లో (%ఔశీతీఎఱఅస్త్ర ఎశీబతీం%) మార్పులేకుండా రోజుకు 12 గంటలు పనిచేసేలా స్టాలిన్ ప్రభుత్వం (%ఏఖశ్రీఱఅ +శీఙ%) ఇటీవల ఓ బిల్లు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీని ప్రకారం.. వారంలో నాలుగు రోజులు మాత్రమే పనిచేసి, మిగతా మూడు రోజులు విశ్రాంతి తీసుకోవచ్చు. 4 రోజుల తర్వాత పనిచేస్తే దానికి తగిన వేతనం ఉండేలా బిల్లు రూపొందిం చారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గత శుక్రవారం ఈ బిల్లును కార్మిక సంక్షేమశాఖ మంత్రి సీవీ గణేశన్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాలు సహా అధికార కూటమిలోని కొందరు సభ్యుల వ్యతిరేకత నడుమ మూజువాణి విధానంలో ఈ బిల్లును ఆమోదించారు. అయితే ఈ బిల్లుపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ బిల్లుతో కార్మికులు శ్రమ దోపిడీకి గురై ప్రమాదముందని ప్రతిపక్షాలే గాక.. డీఎంకే మిత్రపక్షమైన కాంగ్రెస్ కూడా ఆరోపించింది. ఇది పరిశ్రమల యాజమాన్యానికి అనుకూలమైన బిల్లుగా ఉందని మరికొందరు నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలోనే బిల్లుపై స్టాలిన్ ప్రభుత్వం పునరాలోచన చేసినట్లు సమాచారం.

ప్రజాతపన
prajathapana.com

# కంచుకోటపై టీడీపీ గురి

**విజయవాడ :**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపైనా ఆయన కుటుంబంపైనా అడ్డదిడ్డంగా విరుచుకుపడటంలో ఆ ఎమ్మెల్యే ముందు వరుసలో ఉంటారు. 2019 ఎన్నికల్లో గెలిచింది తెలుగుదేశం పార్టీ తరఫునే అయినా ఆ తర్వాత పార్టీకి గుడ్ బై చెప్పేసి వైసీపీ పంచన చేరిపోయారు. వైసీపీలో అధికారికంగా చేరిపోతే ఎక్కడ బహిష్కరణకు గురవుతుందో అనే భయంతో మద్దతుగా నిలిచారు. వైసీపీకి అనుబంధంగా మారిపోయారు. అంతేకాదు రాజకీయంగా భిక్ష పెట్టిన టీడీపీపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. టీడీపీని కరుడుగట్టిన వైసీపీ నేత కూడా విమర్శలు చేయని విధంగా ఇంటా బయట తిట్లపురాణం అందుకోవడంలో ఆ ఎమ్మెల్యే రూటే సెపరేటు. అయితే వచ్చే ఎన్నికల్లో ఆ టీడీపీ రెబల్ ఎమ్మెల్యేను ఓడించాలని తెలుగుదేశం పార్టీ గట్టిగా ప్రయత్నిస్తోంది. ఇంతకీ ఆ ఎమ్మెల్యే ఎవరో అర్థమయ్యే ఉంటుంది కదూ..గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్. వల్లభనేని వంశీమోహన్ ఓటమే ధ్యేయంగా దమ్మున్న నాయకుడిని బరిలోకి దించుతామని టీడీపీ ప్రకటిస్తోంది. దీంతో గన్నవరం వేదికగా వైసీపీ, టీడీపీల మధ్య రాజకీయ పోరు నడుస్తోంది. ఉమ్మడి కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. 2009 నుంచి ఇప్పటి వరకు వరుసగా టీడీపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. 2014,2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా వల్లభనేని వంశీమోహన్ విజయం ఎగురవేశారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో వల్లభనేని వంశీ తన మిత్రులు కొడాలి నాని, పేర్ని నానిలతో కలిసి వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌తో భేటీ అయ్యారు. అప్పటి నుంచి వైసీపీకి అనుబంధంగా వ్యవహరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ తరఫున వల్లభనేని వంశీ మోహన్ పోటీ చేయడం దాదాపు ఖరారైపోయింది. ఇక టీడీపీ అభ్యర్థి ఎవరనేదానిపై పార్టీ అధిష్టానం మల్లగుల్లాలు పడుతుంది. ఈ అసెంబ్లీ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా బచ్చుల అర్జునుడును నియమించింది. అయితే అనారోగ్యం కారణాలతో బచ్చుల అర్జునుడు మృతి చెందారు. దీంతో ఈ నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో ఎవరిని బరిలోకి దించాలనే అంశంపై టీడీపీ అధిష్టానం అన్వేషణ ప్రారంభించింది. వల్లభనేని వంశీ అన్ని వర్గాలకు దగ్గరయ్యారు. ఆర్థికంగానూ స్థితిమంతుడు. మందిబలం కూడా ఉన్నోడు కావడంతో వైసీపీ నాయకత్వం వచ్చే ఎన్నికల్లో వంశీని బరిలోకి దించాలని నిర్ణయించింది. వైసీపీ తరఫున ఈ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్న వారిలో దుట్టా రామచంద్రరావు, యార్లగడ్డ వెంకట్రావులు ఉన్నారు. దీంతో ఈ నేతలు ఇప్పటికే వంశీకి సహాయనిరాకరణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వంశీ బలహీనతలు, వైసీపీపై ప్రభుత్వ వ్యతిరేకతను క్యాష్ చేసుకోవడంతోపాటు ఎలాంటి అభ్యర్థిని బరిలోకి దించాలనే దానిపై చంద్రబాబు నాయుడు మల్లగుల్లాలు పడుతున్నారు. వంశీకి వైసీపీ నాయకత్వం మద్దతు ప్రకటించడంతో ఆ పార్టీలో ఏర్పడిన విభేదాలు కలిసి వస్తాయని టీడీపీ భావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో బలమైన అభ్యర్థి కోసం టీడీపీ అన్వేషణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్, గద్దే రామ్మోహన్, గద్దే అనురాధ, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్లను టీడీపీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు గన్నవరం టీడీపీలో మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు పేర్లతో ఫ్లెక్సీలు వెలిశాయి. దీంతో దాసరి బాలవర్ధనరావు పార్టీలోకి వస్తే గట్టి పోటీ ఇవ్వడంతోపాటు వైసీపీలోని విభేదాలు పార్టీకి కలిసివస్తాయనే ప్రచారం జరుగుతుంది. ఇదిలా ఉంటే గన్నవరం టీడీపీ అభ్యర్థి క్వాలిఫికేషన్స్‌పై మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గన్నవరంలో రూ.150 కోట్లు ఖర్చు పెడతానని ఓ వ్యక్తి తన వద్దకు వచ్చినట్టు వెల్లడించారు. అయితే ఆ వ్యక్తి పేరును మాత్రం చింతమనేని ప్రభాకర్ ప్రకటించలేదు. వచ్చేఎన్నికల్లో డబ్బున్నోడిని కాదు , దమ్మునోడిని నిలబెట్టాలని నిర్ణయించినట్లు చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చింతమనేని ప్రభాకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఉన్నవారు వెళ్తారని.. కొత్తవారు వస్తుంటారని.. అయితే మీరు మీసం మేలేసేలా పార్టీ నాయకత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారింది. గన్నవరం నియోజకవర్గంపై కన్నేసిన అంతటి బడా నాయకుడు ఎవరా అన్న చర్చ అటు టీడీపీలోనూ ఇటు వైసీపీలోనూ చర్చ జరుగుతుంది. టీడీపీ సీనియర్ నేత చింతమనేని ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కౌంటర్ ఇచ్చారు. 23 మంది ఎమ్మెల్యేల్లో నలుగురు మరో పార్టీలోకి వెళ్లినా టీడీపీ వెంటిలేటర్ మీద ఉందా..? లేక 150 మంది శాసనసభ్యుల బలం వున్న పార్టీ వెంటిలేటర్ పైన ఉందో చింతమనేని ప్రభాకర్ సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. చంద్రబాబును చూసి ఆ పార్టీ నాయకులంతా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. మంగమ్మ శపథాలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. గన్నవరంలో చంద్రబాబు, లోకేశ్‌లను పోటీ చేయాల్సిందిగా తాను చాలా సార్లు సవాల్ చేసినట్లు వెల్లడించారు.

# మే 7న తెలంగాణకు మాయావతి

**హైదరాబాద్ :**

బీఎస్పీ చీఫ్ మాయావతి వచ్చే నెల 7వ తేదీన తెలంగాణకు రానున్నారు. ఈ మేరకు 'భరోసా' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు బీఎస్పీ నేతలు కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో సభను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. త్వరలో మీడియా సమక్షంలో బహిరంగ సభ తేదీని అధికారికంగా వెల్లడించనున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మాయావతి మొదటిసారి తెలంగాణకు వస్తున్నారు. దీంతో ఆర్ఎస్పీని, మాయావతిని తెలంగాణ సభలో ఒకే వేదికపై చూసేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు ఆసక్తిగా ఎదురుచుస్తున్నారు. బహుజన రాజ్యాధికార యాత్రతో ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేరువయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడుతూనే ఉన్నారు. నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. యూనివర్శిటీలు, కోచింగ్ సెంటర్లు, లైబ్రరీల్లో విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు తెలుసుకుంటూ వారిని కలుస్తున్నారు. అఖిలపక్ష నాయకులతో కలిసి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటికే ఆర్ఎస్పీ పొలిటికల్‌గా కలిసొచ్చే జిల్లాపై ఫోకస్ పెట్టారు. బీఎస్పీకి ఏ ఏ జిల్లాలో ఏఏ నియోజకవర్గాల్లో ఆదరణ ఉందో అన్నదానిపై దృష్టిసారించారు. ముఖ్యంగా మొదటి నుంచి బీఎస్పీకి అనుకూలంగా ఉండే ఉమ్మడి మహబూబ్ నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలపై ఆర్ఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మిగిత జిల్లాల్లో కూడా పార్టీ బలోపేతం కోసం వ్యూహం సిద్ధం చేసినట్లు సమాచారం. బీఎస్పీ పట్ల ప్రజల్లో క్రేజ్ పెంచడం, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మాయావతితో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా నేతలు వస్తున్నట్లు సమాచారం. ఈ సభకు భారీగా జనసమీకరణ చేయడం కోసం ప్లాన్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలపై ఈ సభ ద్వారా ఆర్ఎస్పీ నిలదీయనున్నారు. ఈ సభలో బీఎస్పీ చీఫ్ మాయావతి చేయబోయే ప్రసంగం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యమంత్రి కేసీఆర్ పై, లిక్కర్ స్కాం వ్యవహారంపై ఏవిధంగా కామెంట్స్ చేస్తారనేది రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

# రాములమ్మ క్లాస్ తో మారేనా

**హైదరాబాద్ :**

తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడేక్కాయి.. ఈసారి కాంగ్రెస్ పార్టీ వర్సెస్ కమలం పార్టీగా మారాయి. ఇన్నాళ్లు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి బీఆర్ఎస్ పార్టీ మీద విమర్శలు గుప్పించాయి. కానీ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడ రేవంత్ రెడ్డి మీద ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్ లను ఉద్దేశిస్తూ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి పలు సూచనలు చేశారు. నిరంతరం తెలంగాణ ఉద్యమకారిణిగా ప్రజల అభిప్రాయం చెప్పడం ఈ సందర్భంలో తన బాధ్యత అన్నారు. బీఆర్ఎస్ తో పోరాడే తమ్ముళ్లు రేవంత్, ఈటల తమ విమర్శల దాడిని ఒకరిపైమరొకరు చేసుకోవడం సరికాదన్నారుఈ విధానాన్ని అధికారపార్టీ ప్రజాస్వామ్య హనన రాజకీయ దుష్కృత్య ధోరణులపై కాక,ప్రతిపక్షాల నేతలు పరస్పరం చేసుకునే మాటల,సవాళ్ల దాడులు, బీఆరెస్‌కు వేడుకలవుతున్నాయి. బీఆరెస్‌తో పోరాడే తమ్ముళ్లు రేవంత్ గారు,ఈటలగారు తమ దాడిని ఒకరిపై ఒకరు కాకండా ఎవరి ధోరణిలో వారు ప్రభుత్వంపై పోరాడటం అవసరమేమోరేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్ ఎవరి ధోరణిలో వారు ప్రభుత్వంపై పోరాడటం అవసరమేమో అనిపిస్తుందని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా కొంచెం ఆలోచించాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి అన్నారు. తెలంగాణ ప్రస్తుత పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉన్న ఇద్దరికీ చెప్పడం తన బాధ్యత అన్నారు. దేశంలోనే అత్యంత ధన ప్రభావిత ఎన్నికల కార్యాచరణ తెలంగాణలో కొనసాగుతోందని విజయశాంతి పేర్కొన్నారు. ఇది మన తెలంగాణ రాజకీయ కార్యకర్తలందరూ గత తొమ్మిది సంవత్సరాలుగా చూస్తున్న వాస్తవమని తెలిపారు. దీనికి గల కారణాలు కూడా ఉన్నాయాని బీజేపీ నేత విజయశాంతి అన్నారు. అసలైన దుర్మార్గ వ్యవస్థపై పోరాడ వలసిన కర్తవ్యం మనకు తప్పనిసరిగా ఉందనేది నిజమని ఆమె పేర్కొన్నారు. ఈ విధానాన్ని అధికార పార్టీ ప్రజాస్వామ్య హనన రాజకీయ దుష్కృత్య ధోరణులపై కాక, ప్రతిపక్షాల నేతలు పరస్పరం చేసుకునే మాటలు, సవాళ్ల దాడులు, బీఆర్ఎస్ కు వేడుకలవుతున్నాయని విజయశాంతి చెప్పుకొచ్చారు. మరి విజయశాంతి మాటలను రేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్ వింటారో లేదో చూడాలి మరీ..

# వెబ్బీ అవార్డు రేసులో సేవ్ సాయిల్ ఉద్యమం

**కోయింబత్తూరు:**

సద్గురు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవ్ సాయిల్ ఉద్యమం అంతర్జాతీయ గుర్తింపును పొందనుంది. ప్రతిష్టాత్మక వెబ్బీ అవార్డ్ కోసం ఆసియా నుండి సేవ్ సాయిల్ ఉద్యమం ముందంజలో నలిచింది. 2023 వెబ్బీ అవార్డ్స్ మరియు వెబ్బీ పీపుల్స్ వాయిస్ అవార్డులకు సేవ్ సాయిల్ ఉద్యమాన్ని నామినేట్ చేశరు. ప్రపంచంలో సమాజం కోసం జరిగే మంచి పనులు, ఉద్యమాలను గౌరవించడానికి ఈ పురస్కారాలిస్తారు. ఇలాంటి కేటగరిల్లో ఇదే ప్రపంచంలోనే అత్యుత్తతమైన పురస్కారం. 2023 వెబ్బీ అవార్డ్స్ మరియు వెబ్బీ పీపుల్స్ వాయిస్ అవార్డులకు నామినేట్ అయిన ఏకైక ఉద్యమం సేవ్ సాయిల్. ఉద్యమం ప్రస్తుతం అవార్డు పొందడానికి ముందంజలో ఉంది. 80% ఓట్లతో ఆధిక్యంలో ఉంది. అవార్డ్స్ నామినీలను న్యూయార్క్‌కు చెందిన ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ డిజిటల్ ఆర్ట్స్ ఢ సైన్సెస్ ఎంపిక చేస్తుంది. అకాడమిలో మాజీ వెబ్బీ విజేతలు , నామినీలు ఉంటారు. అలాగే ఇతర ప్రసిద్ధి చెందిన కార్పొరేట్ ప్రముఖులు ఉంటారు. అయితే వీరంతా పర్యావరణాన్ని కాపాడే సంస్థలకు చెందిన వారై ఉంటారు. సేవ్ సాయిల్ ఉద్యమం వెబ్బీ పీపుల్స్ వాయిస్ అవార్డు ఉత్తమ సామాజిక ప్రచారం – సస్టైనబిలిటీ అండ్ ఎన్విరాన్‌మెంట్ విభాగంలో నామినేట్ చేశారు. ప్రజల నుండి అత్యధిక సంఖ్యలో ఆన్‌లైన్ ఓట్లను పొందిన ఉద్యమాన్ని వేజేతగా ప్రకటిస్తారు. ఈ విషయంలో సేవ్ సాయిల్ ఉద్యమం అందరి కంటే ఎక్కువ ఓట్లు సాధిస్తోంది. సద్గురు స్థాపించిన న్షియస్ ప్లానెట్ – సేవ్ సాయిల్ ఉద్యమం మానవాళి ఎదుర్కొంటున్న విపత్కర నేల క్షీణతపై దృష్టిని తీసుకురావాలనే లక్ష్యంతో ప ని చేస్తోంది. మట్టిని పునరుజ్జీవింపజేయడానికి మొత్తం 193 దేశాలలో ప్రభుత్వ విధానాలను మార్పు కోసం సద్గురు లక్ష్యంగా పెట్టుకున్నారు. మార్చి 2022లో, సద్గురు 100 రోజుల, 30000–కిమీల ప్రయాణాన్ని 27 దేశాలలో ఒంటరిగా మోటర్‌సైకిల్ పై ప్రయాణించారు. ప్రభుత్వ పెద్దలు, ప్రభావశీలులు , సాధారణ ప్రజలను కలుసుకుని, అవగాహన పెంచారు. విధాన మార్పులను సిఫార్సు చేయడానికి అధ్యయనం చేశారు. 3.91 బిలియన్ల ప్రజలకు చేరువైన అతిపెద్ద ప్రజా ఉద్యమంగా సేవ్ సాయిల్ అవతరించింది. 63 దేశాలలో 3 మిలియన్ల మంది పిల్లలు కూడా తమ దేశ నాయకులకు లేఖలు రాశారు, ప్రపంచ నేల యొక్క భయంకరమైన పరిస్థితి , దానిని రక్షించాల్సిన తక్షణ అవసరాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. సేవ్ సాయిల్ ఉద్యమం ప్రారంభించినప్పటి నుండి, 81 దేశాలు నేల పునరుజ్జీవనానికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చాయి. గ్లోబల్ ఫోరమ్‌లలో మట్టి ఒక ముఖ్యమైన సమస్యగా మార్చి చర్చిస్తున్నారు. పాలసీలు , ఆన్–గ్రౌండ్ యాక్షన్ ద్వారా నేల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి మెరుగుపరచడానికి అనేక దేశాలు ఉద్యమంతో చేతులు కలపడంతో సేవ్ సాయిల్ ప్రభావం ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఉది. భూమిని పునరుజ్జీవన ప్రయత్నాలను వేగవంతం చేయడానికి కాన్షియస్ ప్లానెట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాలతో కలిసి పని చేస్తూనే ఉంది. 1996లో ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ డిజిటల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెబ్బీస్ అవార్డును ప్రారంభించింది. 2000+ సభ్యుల జడ్జింగ్ బాడీ ఈ సంస్థకు ఉంటుంది. అకాడమీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు–ప్రముఖ ఇంటర్నెట్ నిపుణులు, వ్యాపార ప్రముఖులు, ప్రముఖులు, దూరదృష్టి గలవారు సృజనాత్మక ప్రముఖులు కమిటలో ఉంటారు. అలాగే మాజీ వెబ్బీ విజేతలు, నామినీలు మరియు ఇతర ఇంటర్నెట్ నిపుణులు అయిన అసోసియేట్ సభ్యులు ఉంటారు. ప్రతి సంవత్సరం, వెబ్బీ పీపుల్స్ వాయిస్ అవార్డ్స్ ప్రపంచం నలుమూలల నుండి మిలియన్ల మంది ఓట్లు వేస్తారు.

# ఏపీ భవన్ విభజనపై సమావేశం మరోసారి వాయిదా

**న్యూఢిల్లీ :**

ఏపీ భవన్ విభజనపై సమావేశం మరోసారి వాయిదా పడింది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి నేతృత్వంలో ఈరోజు జరగాల్సిన సమావేశం బుధవారానికి వాయిదా పడింది. ఈ మేరకు ఇరు రాష్ట్రాల అధికారులకు హోంశాఖ అధికారులు సమాచారం పంపించారు. ఈనెల 26న (బుధవారం) కేంద్ర హోం శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో సమావేశం జరుగనుంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (సెంటర్ స్టేట్ రిలేషన్స్ విభాగం) సంయుక్త కార్యదర్శి అధ్యక్షతన సమావేశం జరగనుంది. బుధవారం జరిగే ఈ సమావేశానికి ఇరు రాష్ట్రాల ఆర్థిక శాఖ కార్యదర్శులు హాజరుకానున్నట్లు సమాచారం. ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్ రావత్), తెలంగాణ




ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కె రామకృష్ణ రావు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. విభజన చట్టం ప్రకారం ఢిల్లీలోని ఏపీ భవన్ 10 ఏళ్ళలో విభజన కావాల్సి ఉంది. ప్రస్తుతం 48శాతం తెలంగాణ, 52 శాతం ఏపీ వాటాగా ఆస్తులు పంచుకుని రెండు తెలుగు రాష్ట్రాలు ఢిల్లీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే విభజన చట్టం ప్రకారం ఉమ్మడి ఆస్తులు పంచుకోవాలని రెండు రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ సూచించిన విషయం తెలిసిందే.

# సత్యపాల్ మాలిక్ కు సీబీఐ నోటీసులు

**శ్రీనగర్ :**

2019లో జరిగిన పుల్వామా అటాక్ లో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు చనిపోయారు. అయితే ఆ దారుణంలో ప్రధాని నరేంద్రమోదీ సహా కేంద్రం తప్పులు చాలా ఉన్నాయంటూ సంచలన ఆరోపణలు చేశారు జమ్ము కశ్మీర్ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ సత్యపాల్ మాలిక్. ఆ టైమ్ లో చాలా విషయాలపై తనను సైలెంట్ గా ఉండాలని మోదీ, అజిత్ ధోవల్ సూచించారని చెప్పిన సత్యపాల్ మాలిక్...సీఆర్పీఎఫ్ జవాన్లు రోడ్ ట్రావెల్ చేయటం సేఫ్ కాదని..ఎయిర్ క్రాఫ్టులు అడిగితే కేంద్రం అందుకు నిరాకరించిదంటూ బాంబు పేల్చారు. వైర్ కోసం కరణ్ థాపర్ చేసిన ఈ ఇంటర్వ్యూలో సత్యపాల్ మాలిక్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపాయి. ఆ విషయం పక్కన పెడితే ఇప్పుడు సత్యపాల్ మాలిక్ కు సీబీఐ నోటీసులు ఇచ్చింది. రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కి చెందిన ఓ కేసులో సీబీఐ విచారణకు ఈనెల 28న హాజరు కావాలని సత్యపాల్ మాలిక్ తాఖీదులు అందాయి. ఇలా కేంద్రంపై విమర్శలు చేశారో లేదో అలా సీబీఐ నోటీసులు వచ్చాయంటూ ప్రతిపక్షాలు ఈ అంశంపై తమ గళాన్ని బలంగా వినిపిస్తున్నాయి. బీజేపీ టైమ్ లోనే నాలుగు రాష్ట్రాలకు సత్యపాల్ మాలిక్ గవర్నర్ గా పనిచేశారు.



2017–18 బిహార్ గవర్నర్, 2018–19 అక్టోబర్ వరకూ జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ గా ఉన్నారు. 2019 ఫిబ్రవరి 14 పుల్వామా వద్ద ఉగ్రదాడి జరిగి 40మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత ప్రభుత్వం సత్యపాల్ మాలిక్ ను గోవాకు గవర్నర్ గా నియమించింది. 2019–20 వరకూ గోవా గవర్నర్ గా, 2020 నుంచి 2022 అక్టోబర్ కు మేఘాలయకు గవర్నర్ గా ఉన్నారు సత్యపాల్ మాలిక్. బీజేపీ ప్రభుత్వంలో ఇంత కాలం గవర్నర్ గా పనిచేసిన ఆయన..ఆ బాధ్యతల నుంచి తప్పుకోగానే ఇలా పుల్వామా అటాక్ లాంటి సెన్సిటివ్ ఘటనపై కామెంట్స్ చేశారు. తాజాగా తనకు సీబీఐ నోటీసులు ఇవ్వటంపై సత్యపాల్ మాలిక్ స్పందించారు. తాను రైతుబిడ్డను అని.. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. సీబీఐ కి కొన్ని అంశాలపై స్పష్టత కావాలని కోరుకుంటున్నారని.. అవి అందించేందుకు తాను సిద్ధమని తెలిపారు. కానీ బీజేపీ ప్రభుత్వం మాత్రం 2024లో మళ్లీ అధికారంలోకి రాదని చెబుతున్నారు సత్యపాల్ మాలిక్. పనిలో పనిగా మోదీపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు సత్యపాల్ మాలిక్. 2019 ఫిబ్రవరి 14వ తేదీన పాకిస్థాన్ ముష్కరులు సీఆర్పీఎఫ్ కాన్వాయ్ ను లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతికి దాడికి తెగబడ్డారు. జైషేమహమ్మద్ ఉగ్రవాదులు జరిపిన ఈ దాడిలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) కు చెందిన 40 మంది జవాన్లు అమరులు అయ్యారు. ఈ ఘటన దేశ చరిత్రలోనే చీకటి రోజుగా మిగిలిపోయింది. వీరసైనికులను తలుచుకుంటూ దేశ ప్రజల గుండెల్ని పిండేసిన ఈ ఆరోజును భారతీయులు ఎప్పటికీ మరిచిపోలేరు. సరిగ్గా నాలుగేళ్ల కిందట ఇదే రోజున జాతీయ రహదారి 44పై భారతీయ సైనికులను తీసుకెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో) కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ దాడిలో 76వ బెటాలియన్ కు చెందిన 40 మంది సెంట్రల్ సీఆర్పీఎఫ్ సైనికులు, ఒక ఉగ్రవాది మరణించారు. మరో 35 మంది గాయపడ్డారు. అయితే ఈ దాడికి పాల్పడింది తామేనని జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది.

# రక్షణ నిధికి టీడీపీ మరో సెల్ఫీ ఛాలెంజ్

**తిరువూరు**

తిరువూరు నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య సెల్ఫీ ఛాలెంజ్ ల పర్వం తారాస్థాయికి చేరింది. తిరువూరు పట్టణంలో పోలీసు బలగాలు మోహరించాయి. ఇరు పార్టీల నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఇటువంటి ఉద్రిక్త పరిస్థితుల నడుమ సెల్ఫీకి కాదేదీ అనర్హం అన్న చందంగా టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి వాసం మునియ్య తనదైన స్టైల్ లో ఇంటివద్ద నుండే ఎమ్మెల్యే రక్షణ నిధికి మరో సెల్ఫీ ఛాలెంజ్ సవాల్ విసిరారు. 2017, 2018 లో తాను ఏ–కొండూరు మండలం ఎంపీపీగా పంచాయతీరాజ్ శాఖ నుండి రెండు అవార్డులు తీసుకున్నానని, రక్షణ నిధి ఒక్క అవార్డు తెచ్చావా? అని తాను పొందిన అవార్డులతో సెల్ఫీ దిగి రక్షణనిధికి సవాల్ విసిరారు. టీడీపీ పాలనలో ఏ కొండూరు మండలాన్ని అభివృద్ధి చేశానని, ప్రభుత్వం దానికి గుర్తింపునిచ్చి అవార్డులిచ్చిందని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో పంచాయతీలు దివాళా తీశాయని, పంచాయతీల నిధులు రూ.8,548.29కోట్లను దారిమళ్లించి దోచుకున్నారని తెలిపారు. తిరువూరుకు నిధులు లేవని, రక్షణ"నిధి కి" మాత్రం ముడుపులు భారీగా అందుతున్నాయని పేర్కొన్నారు. తిరువూరుకు ఏం చేశాడో చెప్పలేక బహిరంగ చర్చకు వస్తానన్న ఎమ్మెల్యే రక్షణ నిధి, పోలీసులను పంపారని ఎద్దేవా చేశారు.

ప్రజాతపన
prajathapana.com

## రెండు బస్సులు ఢీ

**మచిలీపట్నం**
మచిలీపట్నం విజయవాడ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులు గాయాలతో బయటపడ్డారు. గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మచిలీపట్నం రోడ్డు రవాణా సంస్థకు చెందిన ఇంద్ర హైటెక్ బస్సు బెంగళూరు నుంచి మచిలీపట్నం వస్తుండగా గూడూరు దగ్గర ప్రైవేట్ వాహనం మార్నింగ్ స్టార్ బస్సు వెనుక నుండి ఢీకొట్టడంతో ఆర్టీసీ బస్సు పూర్తిగా ధ్వంసం అయింది. బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు చిన్న చిన్న గాయాలు కావడంతో హడావుడిన ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ బస్సు డ్రైవర్ కి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించిన స్థానికులు

## అప్పన్న సన్నిధిలో భక్తుల ఆగచాట్లు

**విశాఖపట్నం**
విశాఖ సింహాచలం చందనోత్సవం అప్పన్నస్వామి భక్తుల దర్శనంలో లోటుపాట్లు అధికారుల తీరుకు అద్దం పడుతున్నాయి.ఈ సారి టైమ్ స్లాటు విదానాన్ని ప్రవేశపెట్టినా భక్తులకు సరైన రీతిలో దర్శనం కల్పించలేని అధికారుల అలసత్వాన్ని టిడిపి మాజీ ఎమ్మెల్యే అనిత ఎండగట్టారు.క్యూలైన్ లో వేచి ఉన్న భక్తుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.విశాఖ జిల్లా సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో భక్తుల అవస్థలు వర్ణనాతీతం. అధికారుల ఏర్పాట్లు చేయడంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 1500 వి వి ఐ పి టికెట్లను నియంత్రించకపోవడం దీనికి ప్రధాన కారణమని భక్తులు మండిపడుతున్నారు.భక్తులకు ఎటువంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.భక్తులకు ఎటువంటి సౌకర్యాలు లేకపోగా దేవస్థానం అధికారులు, పోలీసుల ఇస్టా రాజ్యంగా ఐపొయిందని అన్నారు.

## అత్యద్భుతంగా అప్పన్న చందనోత్సవం

**విశాఖపట్నం**
విశాఖ జిల్లాలోని సింహాచలం అప్పన్నచందనోత్సవాన్ని అత్యద్భుతంగా నిర్వహించామని దేవదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ చెప్పారు. సుమారు రెండున్నర లక్షల మంది భక్తులు చందనోత్సవానికి తరలివచ్చా రని, గతంలో ఎన్నడూ ఇంతలా భక్తులు రాలేదన్నారు. అయినప్పటికీ అధికారయంత్రంగం మొత్తం పటిష్టత చర్య లు తీసుకొని చందనోత్సవాన్ని విజయవంతం చేశార న్నారు. చిన్న చిన్న లోటుపాట్లు సహజమేనని, వాటిని పెద్దగా పట్టించుకోనవసరం లేదన్నారు.

## విశాఖ ఉక్కును నేనే కొంటాను

**విశాఖపట్నం**
విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్రం ప్రైవే టీకరణ చేస్తుందన్న ప్రచారం నేపథ్యం లో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన ప్రకటన చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను తానే కొనుగోలు చేస్తా నని చెప్పారు. ఇందుకోసం 42 వేల కోట్లతో బిడ్ వేస్తానని, పదిహేను రోజు ల్లో 4 వేల కోట్లు ఇస్తానని పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే తానే కొంటానని చెప్పారు.వేలంలో పాల్గొన డానికి అవసరమైన పేపర్ల కోసం అధికారులను సంప్రదిస్తున్నట్లు వివరిం చారు.వైసీపీ, టీడీపీ, సీపీఐ నేతలను కలిసి చర్చలు జరుపుతానని ఆయన వెల్లడించారు.

## ఎన్టీఆర్ జిల్లా తిరువూరు లో ఉద్రిక్తత

**విజయవాడ**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల వలయాన్ని ఛేదించుకుని టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు కొమ్ము బాబురావు బోసుబొమ్మ సెంటర్ కి చేరుకున్నారు. బోసుబొమ్మ సెంటర్ కి భారీగా టీడీపీ నేతలు తరలిరానున్న నేపథ్యంలో ఈ ఘటన జరిగింది. పోలీసులు కళ్లుగప్పి బహిరంగ చర్చ వేదిక దగ్గరకు వచ్చేందుకు టీడీపీ నేతలు సిద్ధమయ్యారు. అయితే పోలీసులు ఒక రోజు ముందు నుండే టీడీపీ నాయకుల్ని హౌస్ అరెస్ట్ లు చేసారు.
టీడీపీ ప్రభుత్వం, ఎంపీ కేశినేని నాని చేసింది అభివృద్ధిపై చర్చకు వస్తామని ఎమ్మెల్యే కి మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్, వాసం మునియ్య, ఎస్సీ సెల్ నాయకులు సవాలు విసిరిన విషయం తెలిసిందే. ఇంకా గృహ నిర్బంధంలోనే మాజీఎమ్మెల్యే స్వామిదాస్ టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య వున్నారు.

## ప్రతి గింజను మేమే కొంటాం

**కోరుట్ల**
రైతు శ్రేయస్సే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని, యాసంగిలో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి, మద్దతు ధర పొందాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రైతులకు సూచించారు. సోమవారంమెట్ పల్లి మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా సీఎం కేసీఆర్ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. దాన్యం సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కొనుగోళ్లు పూర్తయిన రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు...రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఎమ్మెల్యే వెంట సర్పంచ్ తిరుపతి రెడ్డి,అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# సిక్కోలు రాజకీయాల్లో సెల్ఫీ హీట్

**శ్రీకాకుళం:**

సోషల్ మీడియా వేదికగా చేసుకుని టీడీపీ, వైసీపీ నేతలు సెల్ఫీలతో సవాల్ విసురుకుంటు కొత్త ఒరవడికి నాంది పలుకుతున్నారు. మాటకు మాటతో సవాళ్లు విసురుకుంటూ కొత్త తరహా వివాదానికి దారి తీస్తున్నారు. ఈ జాబితాలో సీదిరి అప్పలరాజు, గౌతు శిరీష చేరిపోయారు. రాష్ట్రపశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, పలాస టీడీపీ ఇన్చార్జ్ గౌతు శిరీషల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. పలాసలో శిరీష తన శక్తికి మించి మంత్రి సీదిరితో పోరాతున్నారు. ఈసారి కొత్త ఒరవడి సృష్టిస్తూ ఇద్దరూ సెల్ఫీ ఛాలెంజ్‌లు విసురుకుంటున్నారు. ఇప్పటి వరకు మాటల వార్ సాగగా తాజాగా సెల్ఫీ వార్ వైపు అడుగులు వేసింది. పలాస కాశీబుగ్గలో కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తి అవుతుంది. త్వరలో వైద్య సేవలందిస్తామని చెబుతూ ఆ భవనం ముందు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నిల్చొని, ముఖ్యమంత్రి మాస్క్ ధరించి కుర్చీపై కుర్చొని గురువారం సెల్ఫీ దిగారు. సోషల్ మీడియాలో దీన్ని పోస్టు చేయగానే పెద్ద ఎత్తున వైరల్ అయింది. పలాస నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గౌతు శిరిష పలాస పట్టణానికి ఆనుకుని హుద్‌హుద్ ఇళ్లు చూపుతూ ఆమె సెల్ఫీ దిగారు. దీన్ని సోషల్ మీడియాలో పెట్టి సీదిరికి కౌంటర్ ఇచ్చారు. ఉద్దానం ప్రాంతంలో ఎవరి హయాంలో ఏమి అభివృద్ధి సాగిందో చర్చించుకుందామంటూ ఛాలెంజ్ విసిరారు. రంగులు వేసే భవనం ముందు సెల్ఫీ తీయడం కాదని, ఎన్నికలు వచ్చేలోగా ఆసుపత్రిని ప్రారంభించగలరా? అని శిరీష ఛాలెంజ్ విసిరారు. గతంలో పలాసలో ఎమ్మెల్యేగా ఉన్న గౌతు శివాజీ ఆధ్వర్యంలో నిర్మించిన 2090 టిడ్కో భవనాలు ముందు నిల్చుని ఛాలెంజ్ విసిరారు. పలాసలో సంవత్సరాలు దాటిన కేటీ రోడ్డు విస్తరణ పనులే పూర్తి చేయ లేదని గుర్తు చేశారు. నెమలి కొండపై, బెండికొండ వద్ద హుద్‌హుద్ ఇళ్లు ఎప్పుడు నిర్మించారో స్థానిక ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తమ ప్రభుత్వ హయాంలో సింగుపురం వద్ద ప్రారంభించిన నర్సింగ్ కళాశాల వద్ద ఫొటో తీసుకుని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. నరసన్నపేటలో తమ ప్రభుత్వ హయాంలో రోడ్డు పనులు పూర్తి చేశామని సెల్ఫీలో అధికార పార్టీ నేతలు దిగారు. మరో చోట శిలాఫలాకాన్ని చూపుతు సెల్ఫీ తీసుకున్నారు. ఇలా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సెల్ఫీల యుద్ధం సాగుతోంది. జిల్లాలో శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డుపై ఇరుపక్ష నేతలు కలిసి తిరిగితే ప్రజలు ఎవరెవరిని ఏమంటున్నారో తెలుస్తుందని పలువురు సూచిస్తున్నారు. నాగావళి, వంశధార నది తీర ప్రాంతంలో కరకట్టల నిర్మాణాం చేపడతామని పాలకులు ఇచ్చిన హామీలు వరదలో కొట్టుకుపోయాయి. ఈ తీరప్రాంతాల్లోకి వెళ్లి సెల్ఫీ తీసుకుంటే అభివృద్ధి ఏమిటనేది కనిపిస్తుందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లి మత్యకారులతో కదిలించి సెల్ఫీ తీసుకోవాలని, ఉద్దానం ప్రాంతానికి వెళ్లి కిడ్నీ బాధితుల బాధలో పాలుపంచుకుని సెల్ఫీ తీసుకోవాలని, సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్న నిర్వాసితుల వద్దకు వెళ్లి సెల్ఫీ తీసుకుంటే వారి కష్టాలు తెలుస్తాయని ఒక్కొక్కరూ ఒక్కోలా స్పందిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు వెచ్చించిన నిధులు సకాలంలో ఖర్చు చేసి లక్ష్యాలను పూర్తి చేసుకోలేని రాజకీయ పార్టీ నేతలు సెల్ఫీలకు దిగితే వారి పరువే పోతుందని రాజకీయవిశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు తిరుగుబాటు చేసి సెల్ఫీలకు దిగితే ఎవరైన అడ్డుకోగలరా అని ప్రశ్నిస్తున్నారు.

# గన్నవరం సీట్ కాస్ట్ లీ గురూ...!

**విజయవాడ :**

గన్నవరం టిక్కెట్ కోసం రూ.150 కోట్లు ఖర్చు పెడతామంటూ ఒక వ్యక్తి తనను సంప్రదించారంటూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చింతమనేని ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. గన్నవరం సీట్ కోసం అంత ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందా అనే అంశంపై ఇప్పుడు సర్వత్రా చర్చ మెదలైంది.గన్నవరం సీట్ చాలా కాస్ట్ లీగా మారిందా... సింగిల్ హ్యాండ్ తో 150కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేందుకు కూడా వెనకాడటం లేదని ప్రతిపక్ష పార్టీ చెబుతుంటే, అధికార పక్షం మాటేంటి.. ఇలాంటి పరిస్థితులు నిజంగా ఉన్నాయా అసెంబ్లి సీట్ లో ఎమ్మెల్యేగా గెలవాలంటే అన్ని కోట్లు ఖర్చు చేయాల్సిందేనా.. ఒకవేళ ఓడిపోతే పరిస్థితి ఏంటని సందేహాలు ఇప్పుడు ఎక్కడ చూసినా చర్చ నీయాశంగా మారాయి. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని గన్నవరంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నేత, మాజీ శాసనసభ్యుడు చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్గా మారాయి. తెలుగుదేశం పార్టీ తరపున గన్నవరం సీట్ ను ఇప్పిస్తే 150కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ఒ వ్యక్తి తనను సంప్రదించారని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అయితే అందుకు తాను అంగీకరించలేదన్నారు. దమ్మున్న నాయకుడు కావాలి కాని, కోట్లు ఖర్చు చేసేవాడు అవసరం లేదని చెప్పానని తెలిపారు. మరోవైపున అంత డబ్బు ఇస్తానన్న వ్యక్తి పేరు మాత్రం తాను చెప్పనని చింతమనేని అన్నారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్ లో అగ్గి రాజేశాయి. తెలగు దేశం పార్టీ గన్నవరం సీటుకు 150కోట్లు ఆఫర్ చేస్తే, ఇక అదికార పార్టికి చెందిన సీట్ కోసం అయితే ఎంత డిమాండ్ ఉంటుందో అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నిజంగా సీటు కోసం అంత డిమాండ్ ఉంటే, ఖర్చు చేసిన నాయకుడు ఓటమి పాలయితే అతన్ని ఎవరు ఆదుకుంటారని అధికార, విపక్షాలలో చర్చ మొదలైంది.చింతమనేని ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ స్పందించారు. చింతమనేని వ్యాఖ్యలపై స్పందించిన గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ.. చింతమనేని తన ఊరిలో తన పని చేసుకోవాలని సూచించారు. మంగమ్మ శపథాలు చేయటం మానుకోవాలన్నారు. 23 మంది ఎమ్మెల్యేలు గెలిచి, నలుగురు విభేదించిన టీడీపీ వెంటిలేటర్ మీద ఉందా లేక 151 మంది గెలిచిన పార్టీ వెంటిలేటర్ పైన ఉందో చెప్పాలన్నారు. పోయే కాలం వచ్చిన వాళ్లు .. వాళ్లు పోయారు వీళ్లు పోయారంటూ అరుస్తుంటారని వంశీ ఎద్దేవా చేశారు. 74 ఏళ్లు వచ్చిన చంద్రబాబుకు పరిణతి రాలేదని, ఇంకా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. గన్నవరంలో చంద్రబాబు గానీ లోకేష్ గానీ పోటీ చేయాలని నేను చాలా సార్లు డైరక్ట్ గా చెప్పానని సవాల్ చేశారు. ఎక్కడ నుండో ఇక్కడకు వచ్చి ఇష్టానుసారంగా మాట్లాడటం సమంజనం కాదని చెప్పారు.ఉమ్మడి క్రిష్ణా జిల్లాలోని గన్నవరం, గుడివాడ నియోజకవర్గాలపై తెలుగుదేశం నేతలు పూర్తిగా ఫోకస్ పెట్టారు. ఇప్పటికే ఈ రెండు స్థానాలను కైవసం చేసుకునేందుకు అవసరం అయిన అన్ని మార్గాలను తెలుగు దేశం అన్వేషిస్తోంది. పార్టీకి పూర్తిగా కట్టుబడి ఉండే అభ్యర్థులు, రాజకీయంగా వచ్చే సవాళ్ళను ఎదుర్కొనే వారిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ నాయకత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. గన్నవరంలో సిట్టింగ్ శాసన సభ్యుడు వల్లభనేని వంశీ, గుడివాడ శాసనసభ్యుడిగా ఉన్న మాజీ మంత్రి కొడాలి నానిని ఎట్టి పరిస్థితుల్లో మళ్లీ గెలవనీయకూడదనే ఉద్దేశంతోనే తెలుగు దేశం నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# వామపక్షాలకు కెసిఆర్ గట్టి షాక్ ఇవ్వనున్నారా?

రాబోయే ఎన్నికలకు సంబంధించి వామపక్షాలకు గట్టి షాక్ తగిలేట్లుంది. ఇంతకీ ఆ షాక్ ఏమిటంటే బీఆర్ఎస్ అభ్యర్ధుల గెలుపుకు వామపక్షాలు సహకారం అందించాలని కేసీయార్ స్పష్టంచేయబోతున్నారట. బీఆర్ఎస్ వామపక్షాల పొత్తు ఖాయమని ఇప్పటికే బాగా ప్రచారం జరుగుతోంది. సీపీఐ సీపీఎం నేతలు కూడా దీన్ని ధృవీకరిస్తున్నారు. కాకపోతే పొత్తుల్లో భాగంగా బీఆర్ఎస్ తమకు ఇచ్చే సీట్లు ఏమిటి ? ఎన్ని అనే విషయాలపైనే స్పష్టత లేదని ఇంతకాలం చెబుతున్నారు.అయితే బీఆర్ఎస్ వర్గాల తాజా సమాచారం ఏమిటంటే వామపక్షాలకు ఒక్కసీటు కూడా ఇవ్వటానికి కేసీయార్ ఇష్టపడటంలేదట. ఎందుకంటే ఎక్కడ సీటిచ్చినా వామపక్షాలు గెలిచే అవకాశాలు తక్కువని సర్వేల్లో తేలిందట.ఇదే విషయాన్ని పై రెండు పార్టీలకు కేసీయార్ తన సర్వే నివేదికలను పంపారని పార్టీ నేతలు చెబుతున్నారు. సీట్లివ్వకపోయినా వామపక్షాలు ఎందుకని బీఆర్ఎస్ కు మద్దతిచ్చి గెలుపుకు ప్రయత్నిస్తాయి ? ఎందుకంటే సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సీపీఐ కార్యదర్శి కూనంనేని




సాంబశివరావుకు ఎంఎల్సీ పదవులు ఇస్తానని కేసీయార్ హామీ ఇచ్చారట.ఎంఎల్సీలు బాధ్యతలు తీసుకుని బీఆర్ఎస్ అభ్యర్ధుల గెలుపుకు సహకరించమని కేసీయార్ పై ఇద్దరు కార్యదర్శులను రిక్వెస్టుచేశారట. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీపీఎం ఖమ్మం పాలేరుతో పాటు భద్రాచలంలోను సీపీఐ వైరా కొత్తగూడెం ఖమ్మం నియోజకవర్గాలను కోరుతున్నాయి. అయితే ఈ స్థానాలను ఇవ్వటానికి కేసీయార్ ఏమాత్రం ఇష్టపడటంలేదట.సీట్లిచ్చినా గెలుపు కష్టం కాబట్టి హ్యాపీగా ఎంఎల్సీలు తీసుకుని బీఆర్ఎస్ అభ్యర్ధుల గెలుపుకు రాష్ట్రమంతా ప్రచారం చేయాలని అడిగారని పార్టీవర్గాలు చెప్పాయి. దీనికి వామపక్షాల కార్యదర్శులు అంగీకరించే అవకాశాలే ఎక్కువున్నాయి.ఎందుకంటే కేసీయార్ ఆఫర్ ను కాదంటే ఎంఎల్సీలు కూడా దక్కే అవకాశంలేదు. కేసీయార్ ఆఫర్ ను కాదని విడిపోయి పోటీచేస్తే ఒక్క నియోజకవర్గంలో కూడా వామపక్షాలు గెలిచే అవకాశాలు లేవు. అందుకనే కాస్త బెట్టుచేసినా తర్వాత కార్యదర్శులిద్దరు దిగిరాక వేరే దారిలేదట. అందుకనే రాబోయే ఎన్నికల్లో వామపక్షాలకు కేసీయార్ షాక్ తప్పదనే ప్రచారం పెరిగిపోతోందట.


## అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలి

**జగిత్యాల,**
అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఐసిడిఎస్ జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ ఎల్. రాణి అన్నారు. సోమవారం పట్టణంలోని కాపువాడ, శివ వీధి,దోబివాడ.2, జమ్మిగద్దె అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ ఎల్.రాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, పిల్లల కోసం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు వివిధ రకాలైన సేవలను అందిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించేఆట,పాటల విద్య ద్వారా పిల్లల్లో నైపుణ్యాభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల వేగంగా ఉంటుందని ఆ సమయంలో పౌష్టికాహారాన్ని ఇవ్వడంతోపాటు ఆట,పాటలతో కూడిన విద్యను పిల్లలకి అందిస్తే వారిలో శారీరక, మానసిక అభివృద్ధితో పాటు ఇతర నైపుణ్యాలు అలవడి వారు చురుకుగా ఉంటారని వివరించారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు అందిస్తున్న ఆట,పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధన, సిలబస్ గురించి తల్లులకు, అవగాహన కల్పించారు. అంగన్వాడి పిల్లలచే మంచి అలవాట్లు, కథలు, పాటలు, ఆటలు సృజనాత్మక కార్యక్రమములు అందరిముందు ప్రదర్శింపజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లల అసెస్మెంట్ కార్డ్స్ ను తల్లిదండ్రులకు అందించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు దయావతి, యతీశ్వరి,నీలవేని ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## రైతన్నలకు నష్టపరిహారం చెల్లించాలి

**కోరుట్ల**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నలు ఆవేదనలకు గురవుతున్నారని పంట నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం సత్వరమే స్పందించి పంట నష్టపరిహారం రైతులకు చెల్లించాలని కాంగ్రెస్ నాయకులు సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ అన్నారు. సోమవారం కోరుట్ల నియోజకవర్గం రైతు నాయకు లో కార్యకర్తలతో భారీ ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు అనంతరం ఆయన మాట్లాడారుకోరుట్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులు వడగండ్ల వానలతో పంటలకు అపారనాష్టం కలిగిందన్నారు. అకాల వర్షం, ఈదురు గాలులు, వడగళ్ళకు యాసంగి పంటలను తీవ్రంగా దెబ్బ తీశాయని, బలంగా వీచిన ఈదురుగాలులకు మెట్ పల్లి మండలంతో పాటునియోజకవర్గంలోని పలు మండలాల్లో మామిడి, నువ్వు, సజ్జ, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. మామిడి తోటల్లో మిగిలిన కాయలు నేలరాలిపోగా, వరి పైర్లలో గింజలు నేలరాలిపోవడం, నువ్వు పంట సైతం కర్రలు విరిగి నేల వాలిపోవడంతో ఆయా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని పంట నష్టాన్ని మండలాలు గ్రామాల వారీగా ప్రాథమిక అంచనా వేసి నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వాకిడి సత్యం రెడ్డి, సీనియర్ న్యాయవాది టిపిసిసి ప్రధాన కార్యదర్శి షేర్ నర్సారెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం నాయకులు కటకం గంగారెడ్డి, అల్లూరి లింగారెడ్డి, నూతుల లక్ష్మారెడ్డి, సార్ల అంజిరెడ్డి, సార్ల నడిపి రెడ్డి, నీలి చిట్టి రెడ్డి, కృష్ణమూర్తి, అంబటి హనుమాన్లు, భీమయ్య, లక్ష్మణ్, సింగని మారుతి, యమ నవీన్, రైతు మహిళా సంఘం నాయకురాలు తేలులక్ష్మి, గుగులావత్ మంజుదేవి లతోపాటు పార్టీ నాయకులు పెంట ప్రణయ్, ఎండి రజాక్, పల్లికొండనీ ప్రవీణ్, బర్ల వంశీ, పొట్ట గోపి, గోనప్రసాద్, శ్రీ వర్ధన్, గడప విమల్, పి ఎస్ రెడ్డి, అజహార్, ఆసిఫ్, కంతి హరికుమార్, షరీఫ్, రుక్కు, బాశెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**జగిత్యాల,**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరందు సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 50 ఫిర్యాదులు, వినతులు వచ్చాయిని అధికారులు తెలిపారు.

ప్రజా తపన
prajathapana.com

# పెరుగుతున్న ధరలు - పిల్లల తిప్పలు

**హైదరాబాద్:**

రాష్ట్రంలో ప్రభుత్వ గురుకులాలు అధ్వాన్నంగా తయారయ్యాయి. పిల్లలు తిప్పలు పడుతున్నారు. ఐదేండ్లుగా మెస్? చార్జీలు పెంచకపోవడంతో వారికి క్వాలిటీ ఫుడ్ అందడం లేదు. గురుకులాల సంఖ్యను పెంచినా.. పర్మినెంట్? బిల్డింగ్స్? లేక, కిరాయి బిల్డింగ్స్?లోనే కొనసాగిస్తున్నారు. ఇరుకిరుకు గదుల్లో పిల్లలను కుక్కుతున్నారు. ఎక్కడ కూడా సరిపోయేన్ని టాయిలెట్లు, మరుగుదొడ్లు లేవు. తాగేందుకు సురక్షిత నీరు కూడా అందడం లేదు. తినే తిండి కలుషితమై పిల్లలు అస్వస్థతకు గురవుతున్నా.. కారణాలపై ఆరా తీసే వారు లేరు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 298 (261 +37 జనరల్) రెసిడెన్షియల్ స్కూళ్లు మాత్రమే ఉండేవి. కొత్తగా 608 రెసిడెన్షియల్ స్కూళ్లు, 53 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు ప్రారంభించారు. ప్రస్తుతం గురుకులాల సంఖ్య 959 (906 + 53 డిగ్రీ కాలేజీలు)కు చేరింది. వీటిల్లో సుమారు 2.5 లక్షల మంది చదువుతున్నారు. ఈ గురుకులాలు రోజుకో ఇష్యూతో వార్తల్లోకి ఎక్కుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ గురుకులాలకు సెక్రటరీగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న రోనాల్డ్ రాస్ ఆర్థిక శాఖకే పరిమితమై గురుకులాలపై సరిగా దృష్టి పెట్టలేకపోతున్నారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. గురుకులాల్లో మంచి ఫుడ్ దొరకడంలేదు. వారానికి ఆరుసార్లు గుడ్లు పెట్టాల్సి ఉండగా.. మూడు, నాలుగు సార్లు కూడా పెడ్తలేరు. ఉదయం ఇడ్లి, పూరి, బోండా వంటి టిఫిన్లు పెట్టాల్సి ఉండగా.. కిచిడీ, సాంబారుతో కానిచ్చేస్తున్నారు. నెలకు రెండు సార్లు పెట్టాల్సిన మటన్?ను బంద్? పెట్టి, నాలుగు సార్లు చికెన్? పెడుతున్నారు. నీళ్ల కూరలు, అరకొర భోజనంతో నెట్టుకొస్తున్నారు. కూరలు మొత్తం నీళ్ల నీళ్లుగా, చారు లెక్క చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండ్లను అసలే ఇస్తలేరు. గురుకులాల్లో 2017లో మెస్ చార్జీలు పెంచగా.. ఆ తర్వాత మళ్లీ పెంచలేదు. అప్పటి ధరలకు అనుగుణంగా ఉన్న చార్జీలే ఇప్పుడు వర్తింప జేస్తున్నారు. ప్రస్తుతం కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. దీంతో సగం మెనూనే అమలు చేస్తున్నారు. గతంలో గురుకులాల్లో సపరేట్‌గా వంట మనుషులు ఉండేవారు. వీరిని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో రిక్రూట్ చేసుకునేవారు. ఒక్కో గురుకులంలో 9 మంది దాకా ఉండేవారు. కానీ కొన్నాళ్ల కిందట ఈ వ్యవస్థను రద్దు చేశారు. దీని స్థానంలో ప్రైవేట్ కేటరింగ్ సిస్టంను తీసుకొచ్చారు. దీంతో బయట వాళ్లే ఫుడ్ కుక్ చేస్తారు. ఒక్కో గురుకులానికి నెలకు రూ. 60 వేల చొప్పున కాంట్రాక్టర్‌కు చెల్లిస్తారు. కాంట్రాక్టర్ తాను కొంత మిగిలించుకుని.. ముగ్గురు, నలుగురు వంట మనుషులతో కేటరింగ్? నిర్వహిస్తున్నారు. ఉడికీ ఉడకని అన్నం పెడుతున్నారు. క్వాలిటీ, క్వాంటిటీ ఫుడ్ పెట్టడంలేదు. అన్నంలో పురుగులు వస్తున్నాయని స్టూడెంట్లు ఆందోళనకు దిగినా పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది. మార్చి 15న మహబూబాబాద్ జిల్లా సీరోలులో ఏకలవ్య ఆదర్శ గురుకుల బాలికల స్కూల్‌లో దాదాపు 38 మంది స్టూడెంట్లు కలుషిత ఆహారం తినడం వల్ల వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. మార్చి 16న గద్వాల జిల్లా అలంపూర్ తాలూక ఇటిక్యాల గురు కులంలో పురుగులు ఉన్న భోజనం పెడుతున్నారని ఎంఈవోకు స్టూడెంట్లు ఫిర్యాదు చేశారు. గురుకులాల్లో శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. శానిటేషన్, స్వీపింగ్‌ను ప్రైవేట్ వ్యక్తులతో నిర్వహి స్తున్నారు. వీళ్లకు 2016లో రేట్లను నిర్ణయించారు. ఎస్టీ గురుకులాల్లో నెలకు రూ. 22 వేల దాకా చెల్లిస్తున్నారు. మొదటలో 5వ తరగతి వరకు మాత్రమే ఉన్న గురుకులాలు ఇప్పుడు ఇంటర్మీడియెట్ వరకు అప్?గ్రేడ్? అయ్యాయి. ఒక్కో గురుకులంలో అరకొర జీతంతో, నలుగురైదుగురు సిబ్బందితోనే శానిటేషన్, స్వీపింగ్? నిర్వహిస్తుండటంతో.. ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోతున్నది. పలుచోట్ల నీటి వసతి లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. సరిపోయేన్ని బాత్ రూమ్‌లు, టాయిలెట్స్ కూడా ఎక్కడా లేవు. స్టూడెంట్స్ సిక్ అయితే ట్యాబ్లెట్స్ కూడా అందుబాటులో ఉండటంలేదు. హనుమకొండ, కమలాపూర్ మండలాల మహాత్మజ్యోతి బాపూలే రెసిడెన్షియల్? స్కూల్?ను హసన్?పర్తి మండలం జయగిరి సమీపంలో నిర్వహిస్తున్నారు. మొత్తం స్టూడెంట్స్? 643 మంది ఉండగా.. పర్మినెంట్? బిల్డింగ్? లేక కిరాయి బిల్డింగ్?లో కొనసాగిస్తున్నారు. ఇది కూడా శిథిలావస్థకు చేరింది. చుట్టుపక్కల గ్రానైట్స్? కు సంబంధించి తరచూ బాంబ్? బ్లాస్టింగ్స్ చేస్తుండటంతో గోడలు బీటలు వారుతున్నాయి. ఈ మొత్తం బిల్డింగ్? కు అద్దె రూపంలో ప్రతి నెలా 3.46 లక్షలు చెల్లిస్తున్నారు. కిటికీల అద్దాలు పగిలిపోవడంతో పిల్లలు అట్టలను అడ్డుగా పెట్టుకుని క్లాస్?లు వింటున్నారు. వంట గది అధ్వాన్నంగా మారింది. చెత్తచెదారం, ఖాళీ పాల ప్యాకెట్స్?, ఇతర వ్యర్థాలు ఆ పక్కనే పడేస్తుండటంతో ఎలుకలు, పాములకు ఆవాసంగా మారింది. దీంతో ఆవరణలో తరచూ పాములు కనిపిస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. ఇక తాగునీటి సౌకర్యం కల్పించేందుకు సరైనా ఏర్పాట్లు కూడా లేవు. బిల్డింగ్? మొత్తంలో రెండు వాటర్ ఫిల్టర్లు ఉండగా.. అందులో ఒకటి ఖరాబైంది. హాస్టల్? ఫుడ్ బాగోలేకపోవడంతో 15 రోజుల కిందట హసన్‌పర్తి మండల కేంద్రంలో దాదాపు వంద మంది స్టూడెంట్స్ ఆందోళన నిర్వహించారు. నల్గొండ జిల్లా దామరచర్ల గిరిజన బాలికల గురుకులంలో ఈ నెల 17న నిద్రలో ఉన్న ఆరుగురు విద్యార్థినులను ఎలుకలు కొరికాయి. ఇదే గురుకులంలో ఏప్రిల్ 16న ఫుడ్ పాయిజన్ అయి 25 మంది హాస్పిటల్? పాలయ్యారు. ఈ రెండు మూడు గురుకులాలే కాదు, రాష్ట్రంలోని చాలా గురుకులాల్లో స్టూడెంట్లు సమస్యలతో సతమతమవుతున్నారు. సౌలతుల్లేక బిక్కుబిక్కుమంటున్నారు. సరైన భోజనం అందక అలమటిస్తున్నారు. జబ్బు చేసినా, ఎలుకలు కొరికినా.. పట్టించుకునే దిక్కు లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్? జిల్లా కీసర మండలం బోగారం బీసీ గురుకులంలో మార్చి 21న పాముకాటుతో శివశంకర్? అనే విద్యార్థి చనిపోయాడు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని అబ్బాయిల గురుకులంలో సరిగ్గా భోజనం పెట్టడం లేదని మార్చి 3న విద్యార్థులు రోడ్డెక్కారు.

# కర్ణాటక ఫలితాలపై నేతల లెక్కలు

**హైదరాబాద్ :**

మరికొద్ది నెలల్లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహాలు, ప్రతివ్యూహాలు రచించే పనిలో పడ్డాయి. ఓ వైపు ప్రజల్లోకి వెళ్తూనే... ప్రత్యర్థులను ఢీకొట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నాయి. ఇక కీలక నేతలు కూడా టికెట్లపై లెక్కలు వేసుకుంటున్నారు. సీటుపై క్లారిటీ లేకపోతే పక్క పార్టీ లైన్ లోకి వెళ్లిపోతున్నారు. ఆ దిశగా ఆయా పార్టీల హైకమాండ్ లతో చర్చలు జరుపుతున్నారు. ఇవన్నీ ఒకలా ఉంటే... మరో అంశం కూడా నేతల అభిప్రాయాలను ప్రభావితం చేస్తుందట..! ఇప్పుడు ఇదే తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం సరిహద్దు రాష్ట్రమైన కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రస్తుతం బీజేపీ అధికారంలో ఉండగా... ఈసారి కాంగ్రెస్ గట్టిగా ప్రయత్నిస్తోంది. అగ్రనేతలు కూడా భారీగా ప్రచారం చేస్తున్నారు. ఎలాగైనా కర్ణాటకలో గెలిచి దక్షిణాదిపై పట్టు నిలుపుకోవాలని కమలనాథులు ప్రయత్ని స్తున్నారు. ఇక కర్ణాటకలో గెలిచి... తెలం గాణను కొట్టాలని హస్తం పార్టీ భావిస్తోంది. కర్ణాటకలో జరుగుతున్న ఎన్నికల్లో తెలంగాణకు చెందిన నేతలు కూడా ప్రచారానికి వెళ్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే పార్టీ మారే నేతలు కూడా కర్ణాటక ఎన్నికల ఫలితాలపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నారట..! పార్టీ మారే విషయంలో కూడా ఫలితాలను పరిగణలోకి తీసుకోవాలని భావిస్తున్నారట..! ఫలితాలను బట్టి కాంగ్రెస్ లోకి వెళ్లాలా..? లేక బీజేపీలోకి వెళ్లాలా..? అనే దానిపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం కూడా ఉందట..! ఇదే అంశంపై ముఖ్య నేతలతో కూడా చర్చలు జరుపుతున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ విషయంలో మాజీ ఎంపీ పొంగులేటి ముందున్నారనే చర్చ నడుస్తోంది. తన రాజకీయ భవిష్యత్తుపై ఏపీ సీఎం జగన్ తో కూడా చర్చలు జరిపారని? అందులో భాగంగానే కర్ణాటక ఫలితాలు కూడా చర్చకు వచ్చాయని తెలుస్తోంది. ఆయనే కాదు? మరికొంత మంది నేతలు కూడా ఈ ఫలితాలపై ఓ కన్నేశారన్న చర్చ జోరందు కుంటుంది. మొత్తంగా మరికొద్ది నెలల్లోనే ఎన్నికలు రానున్న వేళ... తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్ గా మారుతున్నాయి. అధికార పార్టీనే కాకుండా... బీజేపీ, కాంగ్రెస్ కు చెందిన పలువురు నేతలు పార్టీలు మారే అవకాశం ఉందన్న చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరు ఏ పార్టీలోకి వెళ్తారు..? ఏ నేతకు ఎలాంటి హామీ ఇస్తున్నారనేది మాత్రం ఇంట్రెస్టింగ్ గా మారింది...!

# కాక రేపుతున్న 25 కోట్లు

**హైదరాబాద్ :**

పాతిక కోట్ల మ్యాటర్ తెలంగాణ రాజకీయాల్లో కాకరేపింది. కాంగ్రెస్ అండ్ బీఆర్ఎస్ టార్గెట్‌గా ఈటల చేసిన కామెంట్స్ రచ్చ సృష్టించాయ్. సవాళ్లు ప్రతి సవాళ్లతో పొలిటికల్ సీన్ హీటెక్కిపోయింది. దమ్ముంటే భాగ్యలక్ష్మి టెంపుల్‌కి రా!. కేసీఆర్ నుంచి డబ్బు తీసుకోలేదని నేను ప్రమాణం చేస్తా!. నువ్వు చెప్పింది నిజమైతే వచ్చి ప్రమాణం చెయ్!. ఈటల టార్గెట్‌గా రేవంత్ వదిలిన ఈ సవాల్‌తో రోజంతా భారీ హైడ్రామా నడిచింది. భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా రేవంత్ వార్నింగ్ ఇస్తే, అంతే దీటుగా కౌంటర్ ఇచ్చారు ఈటల. ఇంతకీ, రేవంత్ ఇచ్చిన వార్నింగ్ ఏంటి? ఈటల కౌంటర్ ఏంటి? ఈటల చేసిన ఈ కామెంట్సే తెలంగాణ పాలిటిక్స్‌లో ఒక్కసారిగా మంటలు పుట్టించాయ్. రేవంత్‌తోపాటు కాంగ్రెస్ లీడర్స్ అంతా ఈటలపై భగ్గుమన్నారు. నీ మాటల్లో నిజంగానే నిజముంటే రా.. భాగ్మలక్ష్మి టెంపుల్‌లో ప్రమాణం చేద్దాం అంటూ రేవంత్ సవాల్ విసరడంతో పొలిటికల్ హీట్ సర్రున లేచింది. దమ్ముంటే రా!. కేసీఆర్ నుంచి డబ్బు తీసుకోలేదని నేను ప్రమాణం చేస్తా!. నువ్వు చెప్పింది నిజమైతే ప్రమాణం చెయ్!. ఇదీ, బీజేపీ ఎమ్మెల్యే ఈటల టార్గెట్‌గా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వదిలిన సవాల్. రేవంత్ అంత మాటంటే బీజేపీ ఊరుకుంటుందా!. ఈటల తరపున సీన్‌లోకి దిగిన కాషాయ నేతలు ప్రతి సవాల్ విసిరారు!. ముందు, ఓటుకు నోటు కథ చెప్పు!. దానిపై ప్రమాణం చేయడానికి సిద్ధమా అంటూ రివర్స్‌లో కౌంటర్ ఇచ్చారు. అయితే, చెప్పినట్టే భాగ్యలక్ష్మి టెంపుల్‌కి వచ్చిన రేవంత్.. ఈటలపై ఒక రేంజ్‌లో చెలరేగిపోయారు. కేసీఆర్‌పై పోరాటం చేస్తుంటే అమ్ముడుపోయామ్ అంటావా!. ఖబడ్దార్ రాజేందర్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. మొత్తానికి పాతిక కోట్ల క్యాష్ ఇష్యూ ఒక్కసారిగా తెలంగాణలో కాకపుట్టించింది. సవాళ్లు ప్రతి సవాళ్లతో రోజంతా హీట్ పెంచింది. చెప్పినట్టే భాగ్యలక్ష్మి టెంపుల్‌కొచ్చి రేవంత్‌రెడ్డి ప్రమాణం చేస్తే, ఈటల మాత్రం లైట్ తీస్కున్నారు. మరి, ఇది ఇంతటితోనే ఆగుతుందా? లేక మరిన్ని ప్రకంపనలు రేపుతుందా? అనేది చూడాలి.

# ప్రైవేటు ల్యాబ్‌లతో దవాఖానాలు

**వరంగల్ :**

ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న వరంగల్ ఎంజీఎంలో ట్రీట్?మెంట్ అందాలంటే చాలా ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే నిరుపేదలకు ఫ్రీగా టెస్టులు చేసి.. మందులు అందించాల్సిన డాక్టర్లు, సిబ్బంది ప్రైవేటు ల్యాబ్?లతో చేతులు కలిపి పేషెంట్లను నిలువునా ముంచుతున్నారు. కేవలం టెస్టులే కాకుండా పేషెంట్లకు రాసే మందుల విషయంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రైవేటు హాస్పిటల్?లో పైసలు ఖర్చు పెట్టే స్తోమత లేని వందలాది మంది నిరుపేదలు ఎంజీఎం హాస్పిటల్‌కు తరలివస్తుంటారు. ఇలా రోజూ మూడు నుంచి నాలుగు వేల మంది ఓపీ సేవల కోసం వస్తుండగా.. రెండు నుంచి మూడు వందల మంది ఇన్? పేషెంట్లుగా అడ్మిట్ అవుతున్నారు. కాగా ఇన్? పేషెంట్లకు టెస్టులు చేసేందుకు ఎంజీఎంలో అన్ని రకాల ల్యాబ్ ఎక్విప్‌మెంట్‌అందుబాటులో ఉన్నాయి. అందులో ఉన్న సిబ్బంది దాదాపు 50 రకాల టెస్టులు కూడా చేస్తున్నారు. ఇంత ఎక్విప్ మెంట్, ల్యాబ్‌టెక్నీషియన్స్ ఉన్నా.. పేషెంట్లు ప్రైవేటు ల్యాబ్‌ల్లోనే టెస్టులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. కొత్త పేషెంట్?అడ్మిట్ అయిన వెంటనే ప్రైవేటు ల్యాబ్?ల సిబ్బందికి సమాచారం అందుతోంది. ఆ వెంటనే వారు వార్డుల్లోకి ఎంటరై నేరుగా పేషెంట్ల దగ్గరకు వెళ్తున్నారు. ప్రతి బెడ్?దగ్గరకు వెళ్లి 'ఎంజీఎంలో టెస్టులు లేట్‌గా చేస్తరు.. మా ల్యాబ్ లో చేయించుకోండి' అంటూ బేరం ఆడుతున్నారు. వేరే ల్యాబ్ లలో పెద్ద మొత్తంలో ఖర్చవుతుందని, తమ ల్యాబ్ లో డిస్కౌంట్ ఇస్తున్నామంటూ మాయమాటలు చెప్పి పేషెంట్లను బుట్టలో వేసుకుంటున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని కొంతమంది నర్సులు, డాక్టర్లు కమిషన్లకు కక్కుర్తిపడి ప్రైవేటు ల్యాబ్‌ల సిబ్బందికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి ఎంజీఎంతో పాటు కేఎంసీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో అన్ని రకాల టెస్టులు చేయడానికి సౌకర్యాలు ఉన్నాయి. ఇక్కడ ఎక్విప్ మెంట్ లేకుంటే ఎంజీఎం డాక్టర్ల రిఫరెన్స్?మేరకు ప్రైవేట్‌ల్యాబ్స్‌కు పంపించాలి. కానీ ఇక్కడ అలా జరగడం లేదు. కొంతమంది సిబ్బంది ప్రైవేటు ల్యాబ్‌లతో ముందస్తుగా ఒప్పందం కుదుర్చుకుని శాంపిల్స్ అన్నీ ప్రైవేటు సిబ్బంది చేతిలో పెడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇలా ప్రతీ టెస్టుకు కమిషన్ అందుతుండటంతో పేషెంట్లకు అవసరం లేని టెస్టులు కూడా రాస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రైవేటు ల్యాబ్?ల బాగోతంలో ఎంజీఎం ఆసుపత్రికి చెందిన ఓ పెద్ద డాక్టర్ పాత్ర కూడా ప్రధానంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ పెద్ద డాక్టర్ సూచన మేరకు ఎంజీఎం ఎదురుగానే ఓ ప్రైవేటు ల్యాబ్ ఏర్పాటు చేసి దందా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా ఎప్పటినుంచో సాగుతోంది. హాస్పిటల్ పెద్ద డాక్టర్ల ముందే ప్రైవేట్‌ల్యాబ్‌ల సిబ్బంది పేషెంట్‌ల నుంచి శాంపిల్స్ తీసుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. దీంతో గతంలో ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో 'ప్రైవేటు ల్యాబ్ సిబ్బంది ఎంజీఎం లోపలికి రాకూడదు' అనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఒకట్రెండు రోజులు సీరియస్?గా వ్యవహరించి ఆ తరువాత లైట్ తీసుకున్నారు. దీంతో ప్రైవేట్ ల్యాబ్?ల దోపిడీకి అడ్డుకట్ట పడటం లేదు. ఓ వైపు ఎంజీఎంలో ప్రైవేట్?ల్యాబ్?ల దందా నడుస్తుంటే.. మరో వైపు పేషెంట్లకు రాసే మందుల విషయంలోనూ అదే జరుగుతోంది. పేషెంట్లకు ఆసుపత్రి ఫార్మసీలో దొరికే మందులు కాకుండా వేరే కంపెనీలకు సంబంధించిన మెడిసిన్ రాస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి రోజూ వివిధ మెడికల్ ఏజెన్సీలకు సంబంధించిన రిప్రజెంటేటివ్స్? హాస్పిటల్?కు రావడం.. వారి మందులు మాత్రమే రాసేలా చూడాలంటూ ఆఫర్లు ప్రకటిస్తుండటంతో ఎంజీఎం డాక్టర్లు కూడా మెడిసిన్ బయటకు రాస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోకి మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఎంటర్ కాకూడదన్న నిబంధన ఉంది. కానీ డాక్టర్ల ఎంకరేజ్?మెంట్ వల్ల మెడికల్ ఏజెన్సీల ప్రతినిధులు వార్డుల్లో యథేచ్ఛగా తిరగడమే కాకుండా.. డ్యూటీ టైమ్‌లో డాక్టర్ల క్యాబిన్‌లలో చర్చలు జరుపుతున్నారు. దీంతో పేషెంట్లు మెడిసిన్ కోసం ప్రైవేటు మెడికల్? షాపులకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఇప్పటికైనా ఎంజీఎంలో దందా సాగిస్తున్న ప్రైవేట్ ల్యాబ్ లు, మెడికల్ ఏజెన్సీలకు చెక్ పెట్టాలని, నిరుపేదలు దోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకోవాలని పేషెంట్లు, వారి బంధువులు కోరుతున్నారు.

# ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా!

**హైదరాబాద్ :**

వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పాదయాత్రను ఆపాల్సిన అవసరం లేదని వైఎస్ విజయమ్మ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని ప్రశిస్తున్నారనే షర్మిలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. షర్మిల టెర్రరిస్ట్ కాదన్నారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. ఎప్పుడూ చూసిన షర్మిల ఇంటి చుట్టూ పోలీసులు ఉంటున్నారన్నారు. షర్మిలను పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారో కారణం చెప్పమంటే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలని చెబుతున్నారని తెలిపారు. షర్మిలకు వ్యక్తి గత స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. "పోలీసులు మీద మీద పడుతుంటే ఆవేశం రాదా.. నేను కొట్టాలనుకుంటే కొట్టగలను..నేను కొట్టలేదు" అని అన్నారు. నియంత, అసమర్థ పాలనను ప్రశ్నిస్తున్నారని... ప్రశ్నించే గొంతుని నొక్కేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల



సిట్ కార్యాలయానికి వెళ్తుంటే అరెస్ట్ చేశారని వైఎస్ విజయమ్మ పేర్కొన్నారు. కాగా.. పోలీసులపై చేయి చేసుకున్న కారణంగా వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్ట్ చేసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. షర్మిలపై ఐపీసీ 330, 353 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విషయం తెలిసిన వైఎస్ విజయమ్మ.. కూతురు షర్మిలను పరామర్శించేందుకు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. విజయమ్మను పోలీసులు అడ్డుకోవడంతో విజయమ్మ అసహనం వ్యక్తం చేశారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఓ మహిళా కానిస్టేబుల్‌పై విజయమ్మ చేయి చేసుకున్నారు.

# పెండింగ్ బిల్లులపై గవర్నర్ కీలక నిర్ణయం

**హైదరాబాద్ :**

పెండింగ్ బిల్లులపై గవర్నర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. డీఎంఈ వయసు విరమణ పెంపు బిల్లును గవర్నర్ తమిళ సై తిరస్కరించారు. పురపాలక చట్ట సవరణ బిల్లుపై వివరణ కోరారు. అలాగే ప్రైవేట్ యూనివర్సిటీలపై సైతం గవర్నర్ వివరణ కోరారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, అడిషనల్ డైరెక్టర్, ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ ఏజ్‌ను 61 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లుకు గవర్నర్ నో



చెప్పారు. మరో రెండు బిల్లులు పురపాలక చట్ట సవరణ బిల్లు, ప్రైవేట్ వర్సిటీల బిల్లుపై వివరణ కావాలంటూ పెండింగ్‌లో పెట్టారు. పురపాలక సంస్థల్లో అవిశ్వాస తీర్మానం పెట్టడానికి ఇంతకాలం ఉన్న మూడేళ్ళ గడువును నాలుగేళ్ళకు పెంచుతూ మున్సిపల్ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం.. తీసుకొచ్చింది. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు మరింత వివరణ అవసరమని గవర్నర్ తమిళసై అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రైవేటు విశ్వ విద్యాలయాలను నెలకొల్పడానికి తీసు కొచ్చిన బిల్లుపై సైతం నిర్ణయం తీసుకున ేముందు ప్రభుత్వం నుంచి వివరణ కావాలని గవర్నర్ అభిప్రాయపడ్డారు

# 4మా నమ్మకం నువ్వే జగన్ ద్వారా ప్రజల్లోకి వైకాపా

**నర్సపురం**

నర్సాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా ప్రజల మనోభా వాలను అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందని. వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కార్యచరణ రూపొందించడం జరిగిందని. రాష్ట్రవ్యాప్తంగా కోటి కుటుంబాలను ఈ కార్యక్రమం ద్వారా నేరుగా కలవడం జరిగిందని. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మొత్తం కోటి 65 లక్షల కుటుంబాలను సందర్శించడమే జరిగిందని. ప్రభుత్వానికి మద్దతుగా 79 లక్షలకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయని. నర్సాపురం నియోజకవర్గంలో 70 వేల కుటుంబాలు ఉండగా గడచిన 15 రోజుల్లో 50 వేల కుటుంబాలను సందర్శించడం జరిగిందని 68% కుటుంబాలు ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని .నరసాపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు ప్రభుత్వానికి మద్దతుగా 28 వేల మిస్డ్ కాల్స్ వచ్చాయని జగన్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ప్రభుత్వ ఛీఫ్ విప్ ప్రసాద్ రాజు అన్నారు.

ప్రజా తపన
prajathapana.com

# మే 5 నుంచి 15 వరకు పోరాటం

**రాజమండ్రి:**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన వ్యతిరేక విధానాలపై మే 5 నుంచి 15 వరకూ పది రోజులు పాటు పోరాటం చేయాలని ఏపీ బీజేపీ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఛార్జ్ షీట్ లు దాఖలు చేస్తాం అన్నారు. బీజేపీ అంటే వైసీపీకి అనుకూలం అన్న వాతావరణాన్ని అధిగమిస్తాం అని చెప్పారు. ఏపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై మే నెలలో 10 రోజులపాటు నిరసన, ఆందోళనతో పోరాట కార్యక్రమాలు చేపడతామన్నారు. కుటుంబ పార్టీలకి బీజేపీ వ్యతిరేకం అన్నారు. మే 15 నుంచి జూన్ 15 వరకు ప్రధాని మోదీ పాలన రాష్ట్ర అభివృద్ధిపై బీజేపీ ప్రచార భేరి నిర్వహిస్తుందన్నారు మాధవ్. తాము జనసేన తోనే ఉన్నామని, జనసేనతోనే కలిసి వెళ్తాం అన్నారు. జనసేనతో కలిసి కార్యక్రమాల రూపకల్పనకు ప్రణాళిక చేస్తున్నానీ అన్నారు. రాష్ట్రంలో అరాచక పరిపాలన జరుగుతుందని ఆరోపించారు. వ్యవస్థలు నాశనం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైఎస్ జగన్ అరాచకాలపై కోర్ కమిటీలో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాగ్దానాలు.. ప్రభుత్వ తప్పిదాలు, భూ కబ్జాలపై కోర్ కమిటీలో చర్చించారు. ఏదో అద్భుతాలు చేస్తానని చెప్పిన సీఎం జగన్ ప్రజల్ని మోసం చేసిన దానిపై రాష్ట్ర జిల్లా స్థాయిలో చార్జ్ షీట్స్ బయటకు తియ్యాలని నిర్ణయం తీసుకున్నట్లు మాధవ్ తెలిపారు. రాష్ట్రంలో భూ దందా... కబ్జాలు, ఇసుక మాఫియా సమస్యతో పాటు మద్యాన్ని నిషేధించాలని వీటిన్నిటిపై ఏపీ బీజేపీ నేతలు ఉద్యమం చేయ్యాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం మోగించనున్నాం. మే 5 నుండి 16 వ తేదీ వరకు రాష్ట్ర జిల్లా స్థాయిలో చార్జిసీట్ తీసుకువచ్చే కార్యక్రమాలు చేపడుతున్నారు. జనసేన నేతలకు కూడా ఈ కార్యక్రమాలు వివరించి కలిసికట్టుగా వేళతామన్నారు. వైసీపీతో బీజేపీ కలిసికట్టుగా వెళ్తుందని... అసత్య ప్రచారం జరుగుతుంది దాని తిప్పి కొడదాం అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు మాధవ్. గతంలో తెలుగు దేశం కూడా రాష్ట్రంలో అరాచకాలు చేసిందని... కుటుంబ పాలన పార్టీలకి బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమేనని స్పష్టం చేశారు. అచ్చెన్నాయుడు, పితాని ఏదో ఊహించి మాట్లాడుతున్నారు.. కేంద్ర పెద్దలలో కూడా జనసేనాని పవన్ భేటీ అయ్యారు. జనసేన, బీజేపీ పరస్పరం గౌరవించుకుంటూ రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని ముందుకు వెళతాం అన్నారు. పవన్ మాతోనే ఉన్నారు.. ఉమ్మడి కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నానీ అని బీజేపీ నేత మాధవ్ స్పష్టం చేశారు. ఏ పార్టీతో పొత్తులు ఉంటాయన్నది బీజేపీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందన్నారు. రోడ్ మ్యాప్ బీజేపీయే ఇవ్వనవసరం లేదు.. పవన్ అయినా ఇవ్వచ్చు అని పేర్కొన్నారు. జనసేనతో కలిసి కార్యక్రమాల రూపకల్పన చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బీజేపీ రాష్ట్ర అంతా అభివృద్ధి జరగాలని కోరుకుంటుందని, అయితే వైసీపీ చెప్పినట్లుగా 3 రాజధానులు ఉండవని, ఏపీకి రాజధాని అమరావతే అని తమ పార్టీ ఎప్పుడో చెప్పిందని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్, టీడీపీతో వెళ్లాలని అనుకుంటే తమ పార్టీ అడ్డుపడుతుందన్న టీడీపీ నేతలు చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదన్నారు మాధవ్.

# డాక్టర్స్ మాదిరిగా లాయర్లకు కుడా రక్షణ చట్టం తీసుక రావాలి

**హైదరాబాద్:**

సామాజిక న్యాయసాధనకై తెలంగాణా బిసి న్యాయవాదుల సంఘం ఈనెల 30న జరుప తలపెట్టిన న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణా బిసి న్యాయవాదుల సంఘం అద్యక్షులు నాగుల శ్రీనివాస్,ప్రదాన కార్యదర్శి బత్తుల కృష్ణ లు విజ్ఞప్తి చేసారు. సోమవారం బిసి భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10గంటల నుంచి 2 గంటల వరకు జరిగే ఈ మహాసభ కు ముఖ్య అతిధులుగా జస్టిస్ సూరేపల్లి నంద, జస్టిస్ ఈ.వి.వీనుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్ , తెలంగాణా అడ్వకేట్ జనరల్ బి.ఎస్.ప్రసాద్,రాజ్యసభ సబ్యులు ఆర్.కృష్ణయ్య లు హాజరవుతున్నట్లు తెలిపారు. హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియమకాలలో బిసి/ఎస్సి/ఎస్టి లకు జనాభా ప్రకారం రిజర్వేషన్ కోటా ప్రవేశపెట్టాలని, అలాగే జూనియర్ బిసి అడ్వకేట్ కు నెలకు 20 వేల స్టైఫండ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి అడ్వకేట్ కు 250 గజాల ప్రభుత్వ స్థలం, ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అడ్వకేట్స్ అందరికీ, కుటుంబ సభ్యులతో ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని కోరారు. ఇటీవల తెలంగాణా రాష్ట్రము లో న్యాయవాదుల పై దాడులు,హత్యలు పెరిగి పోతున్నయని ఆందోళన వ్యక్తం చేసారు.బయట దాడులతో పాటి ఏకంగా కోర్ట్ ఆవరనలోనే లాయర్లపై దాడులు జరుగటం శోచనీయమన్నారు. డాక్టర్స్ మాదిరిగా లాయర్లకు కుడా రక్షణ చట్టం తీసుక రావాలని డిమాండ్ చేసారు. ఈ నెల 30న జరిగే మహా సభకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులలో ప్రాక్టీస్ చేసే బిసి అడ్వకేట్స్ పాల్గొనాలని కృష్ణయ్య పిలుపు నిచ్చారు. అలాగే రాజ్యాంగము ? సామాజిక న్యాయము ? అనే అంశంపై చర్చ జరిపి తీర్మానాలు చేయడము జరుగుతుంది. కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ అడ్వికెట్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# మద్దతు ధర చెల్లించేందుకే కొనుగోలు కేంద్రాలు

**కోరుట్ల,**



రైతంగం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర చెల్లించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కోరుట్ల జడ్పిటిసి దారిశెట్టి లావణ్య- రాజేష్ అన్నారు.. సోమవారం మండలంలోని జోగన్ పెల్లి, పైడిమడుగు, చిన్న మెట్పల్లి, మోహన్ రావు పేట గ్రామాల్లో ఐకేపీ, సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను జడ్పిటిసి దారిశెట్టి లావణ్య- రాజేష్ అధికారులు, ,ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ, గ్రామాన వద్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. .దేశంలోనే ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని, దళారులకు నమ్మి మోసపోవద్దని అన్నారు.. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం పోసే రైతులు సెంటర్ నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేయాలన్నారు.. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకోవచ్చేటప్పుడు ధాన్యాన్ని శుభ్రపరిచి తేమశాతం వచ్చిన తర్వాత తీసుక ంరావాలన్నారు. వాడ్లు కాంట అయిన తర్వాత రైతులు పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా , ఆధార్ కార్డు తీసుకు రావాలన్నారు.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, సర్పంచులు దుంపల నర్సు,దమ్మ భీమరెడ్డి,నూతిపెల్లి గంగరాజు,సరికెల్ల మల్లారెడ్డి,ఎంపిటీసీలు గడికొప్పుల మాధురి,పంచిరి విజయ్, కారుకూరి నర్సయ్య, సింగిల్ విండో చైర్మెన్లు జగన్మోహన్ రావు,బండి భూమయ్య,గడ్డం ఆదిరెడ్డి,ఉపసర్పంచులు బద్దం తిరుపతి రెడ్డి,లాస్యరాము, శ్రీనివాస్ రెడ్డి,బీనవేని రాజేష్,తదితరులు పాల్గొన్నారు..

# వివేక కేసులో ఏం జరుగుతోంది

**కడప:**

మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో రోజుకో మలుపు చోటుచేసుకుంటుంది. సీబీఐ విచారణలో రోజుకో ట్విస్ట్ బయటపడుతుంది. తాజాగా విచారణలో కొత్త కోణం చోటుచేసుకుంది. కోఠిలోని సీబీఐ కార్యాలయానికి సునీత భర్త రాజశేఖర్ రెడ్డి చేరుకున్నారు. ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల విచారణ ముగిసిన తర్వాత సీబీఐ అధికారులతో రాజశేఖర్ రెడ్డి భేటీ అయ్యారు. వివేకా కేసులో పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో సునీత భర్త రాజశేఖర్ రెడ్డిని సీబీఐ అధికారులు ప్రశ్నించడం ప్రాధాన్యతను సంతరించుకుందివివేక రెండో భార్య షమీమ్ సీబీఐ అధికారులకు ఇచ్చిన స్టేట్మెంట్ ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఈ స్టేట్‌మెంట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. రాజశేఖర్ రెడ్డి, అతని సోదరుడిపై షమీమ్ తీవ్ర ఆరోపణలు చేసింది. అనేకసార్లు తనను హెచ్చరించి బెదిరింపులకు దిగారని సీబీఐకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. ఇలాంటి క్రమంలో రాజశేఖర్ రెడ్డిని సీబీఐ అధికారులు విచారించడం హాట్‌టాపిక్‌గా మారింది. రెండు గంటల పాటు రాజశేఖర్ రెడ్డి సీబీఐ ఆఫీసులో ఉన్నారు. సునీత భర్త రాజశేఖర్ రెడ్డిపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మొదటి నుండి ఆరోపణలు చేస్తున్నారు. దీంతో హత్య జరిగిన రోజు రాజశేఖర్ రెడ్డి ఎక్కడ ఉన్నాడు? ఇతని ఆర్థిక, రాజకీయ వ్యవహారాలతో కూడిన 161 స్టేట్మెంట్ సీబీఐ అధికారులు రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. అన్ని అంశాలపై రాజశేఖర్ రెడ్డిని సీబీఐ ప్రశ్నించిందిసీబీఐ అధికారులకు పలు కీలక విషయాలను రాజశేఖర్ రెడ్డి వెల్లడించినట్లు చెబుతు న్నారు. రాజశేఖర్ రెడ్డి, సునీతపై వైఎస్ అవినాష్ రెడ్డి అనేక ఆరోపణలు చేస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి పాత్రపై సీబీఐ అధికారులు విచారణ చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో రాజశేఖర్ రెడ్డిని సీబీఐ అధికారులు ప్రశ్నించడం చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 30తో ఈ కేసు విచారణ పూర్తి చేయాలని సీబీఐకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసు విచారణను సీబీఐ అధికారుల బృందం వేగవంతం చేసింది. ఇటీవల అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, అవినాష్ పీఏ కార్తీక్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం వారిద్దరిని సీబీఐ కస్టడీలోకి తీసుకుని గత రెండు రోజులుగా ప్రశ్నిస్తోంది. వైఎస్ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం స్టే విధించింది. దీంతో ఈ కేసులో ఏం జరుగుతుందనేది హాట్‌టాపిక్‌గా మారింది.

# శ్రీ సత్యసాయి బాబా జన్మదిన సందర్భంగా ఆయుష్ యోగా సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదానం

**నంద్యాల**



భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జన్మదినోత్సవం పురస్కరించుకుని ఆయుష్ యోగా సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఆయుష్ యోగా కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు ఖండే ఆనంద్ గురూజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్ యోగా సేవా సమితి సభ్యులు 25 మంది రక్తదానం చేసినట్లు ఆనంద్ గురూజీ తెలిపారు. అలాగే శాంతిరాం ఆసుపత్రి సహకారంతో బీపీ, ఆర్బిఎస్, బిఎంఇ, కిడ్నీ, లిపిడ్ ప్రొఫైల్, గుండెకు సంబంధించిన ఈసీజీ, టుడి ఎకో పరీక్షలు, మహిళలకు థైరాయిడ్ పరీక్షలు సుమారు రూ. 2వేలు విలువ గలవి కేవలం రూ.450లకే చేశామన్నారు. దాదాపు వంద మంది వరకు ఈ పరీక్షలను చేయించుకున్నట్లు ఆయన తెలిపారు. యోగాతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మీ ఆరోగ్యం మీ చేతుల్లో అనే నినాదంతో ప్రతి ఒక్కరికి యోగాతో పాటు మూడు పూటలా వారికి కావలసిన సాత్వికాహారాన్ని ఎటువంటి లాభాపేక్ష లేకుండా వారికి అందిస్తూ నిత్యసాధన చేపిస్తున్నామని, అలాగే కార్పొరేట్ ఆసుపత్రిలో అధిక మొత్తం ఫీజులు చెల్లించకుండా ఇక్కడే సాధారణ ఫీజులతో వారికి అన్ని రకాల పరీక్షలు ప్రివెంటివ్ మెడిసిన్ చేపించి వారికి జబ్బులుంటే కూడా వాటిని అదుపులోకి తెచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

# జేసీ ప్రభాకర్ రెడ్డి హౌస్ అరెస్టు

**తాడిపత్రి :**



టీడీపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. దీంతో ఆయన ఇంటి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. జేసీ గృహనిర్బంధం నేపథ్యంలో పోలీసులు భారీ ఎత్తున మోహరించారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో పెద్దపప్పూరు వద్ద పెన్నా నదిలో ఇసుక మట్టి అక్రమంగా తవ్వి తరలిస్తున్నారని గతకొంతకాలంగా జేసీ ప్రభాకర్ రెడ్డి వైసీపీ నేతల పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇసుక మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకుంటామని ప్రకటించారు. అలాగే మట్టి ఇసుకను అక్రమంగా తరలించే వాహనాలను తగులబెడతామని జేసీ ప్రభాకర్రెడ్డి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి నుంచి బయటకు రాకుండా సుమారు 100 మంది పోలీసులు ఆయన ఇంటి వద్ద మోహరించారు. ఆయనను ఇంటి నుంచి బయటకు రాకుండా ఉంచేందుకు ఇంటి చుట్టూ బారికేడ్లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జేసీ ప్రభాకర్ రెడ్డికి సంఘీభావం తెలిపేందుకు అక్కడికి వచ్చిన 8 మంది టీడీపీ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం జేసీని గృహనిర్బంధం చేశారు. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు రావడానికి ప్రయత్నించిన ఆయన్ను పోలీసులు తిరిగి ఇంట్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో జేసీ ప్రభాకర్ నేలపై పడిపోయారు. దీంతో పోలీసుల చర్యలను జేసీ తీవ్రం ఖండించారు. తన ఇంటి ముందే కుర్చీలో కూర్చొని ఆయన నిరసన తెలిపారు. దీంతో కుర్చీతో సహా జేసీని బలవంతంగా తిరిగి లోపలికి తీసుకెళ్లేందుకు పోలీసులు ప్రయత్నించారు. పోలీసుల చర్యలను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎద్దపప్పూరు పోలీస్టేషన్ వద్ద ధర్నాకు టీడీపీ శ్రేణులకు జేసీ ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రకటనల వల్లే జేసీని అడ్డుకున్నామని పోలీసులు చెప్పారు. కాగా గతంలో తాడిపత్రి వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డికి మధ్య తీవ్ర మాటల యుద్ధం సాగింది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి నేరుగా దాడికి జేసీ ప్రభాకర్ ఇంటికే వెళ్లడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో మరోసారి తాడిపత్రిలో హైటెన్షన్ ఏర్పడింది. 2014లో తాడిపత్రి ఎమ్మెల్యేగా టీడీపీ నుంచి గెలిచిన జేసీ ప్రభాకర్ రెడ్డి 2019లో పోటీ చేయలేదు. తనకు బదులుగా తన కుమారుడు అస్మిత్ రెడ్డికి సీటు ఇప్పించారు. అయితే జేసీ అస్మిత్ రెడ్డి ఓడిపోయారు. మరోవైపు మునిసిపల్ ఎన్నికల్లో తాడిపత్రిలో టీడీపీ గెలుపొందడంతో జేసీ ప్రభాకర్ రెడ్డి మునిసిపల్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు.

# ఏప్రిల్ 30వ తేదీ లోపల గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డు పూర్తి చేయాలి

**తిరుపతి**



సమయం లేదు మిత్రమా ఏప్రిల్ 30వ తేదీ లోపల తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డును శరవేగంగా పూర్తి చేసి అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి. తాతయ్య గుంట మాస్టర్ ప్లాన్ రోడ్డును గాంధీ విగ్రహం కూడలి నుండి తుడా ఆఫీస్ వరకు తిరుపతి నగర మేయర్ శ్రీమతి డాక్టర్ శిరీష, కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్, ఉప మేయర్ ముద్ర నారాయణ, అధికారులతో కలిసి సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ తిరుపతి గంగ జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డును వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మేయర్ శ్రీమతి డాక్టర్ శిరీష, కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ మాట్లా డుతూ తాతయ్య గుంట మాస్టర్ ప్లాన్ రోడ్డును ప్రజలకి ఇబ్బంది కలక్కుండా నాణ్యతతో శరవేగంతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్లు రోడ్లను పరిశీలించే వారిలో మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డివిజన్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ అధికారులు పాల్గొన్నారు.

# యువగళానికి భారీ ఎత్తున స్పందన

**మూడు జిల్లాలు దాటి...**

**1000 కిలోమీటర్లు దాటిన లోకేశ్ యాత్ర**

**తిరుపతి:**

యువగళం పాదయాత్ర నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా అడుగులు పడుతున్నాయా లేదా అన్నది గమనించాల్సిన బాధ్యత, ఆ యాత్ర ప్రభావం ప్రజల మీద ఎంత ఉంది? తదితర అంశాలను పరిశీలించాల్సిన బాధ్యత రాజకీయ సామాజిక అధ్యాయనసంస్థగా మాపై బాధ్యత ఉంది. అందులో భాగంగానే యువగళం పాదయాత్ర జరిగిన ఉమ్మడి చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలో వారం రోజులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ అంశాలను పరిశీలించడం జరిగింది. అందులో భాగంగానే ఈ విశ్లేషణ.పాదయాత్ర ఒక లక్ష్యం కోసం సాగుతుంది. ఆ లక్ష్యంలో భాగంగా మొదటిది యువగళం పాదయాత్రతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు యాక్టివేట్ అవుతున్నారు. రెండోది తనను తాను ఒక సమర్థవంత నాయకుడిగా నిరూపించుకున్నారు. మూడోది తన చుట్టూ ఉండే నాయకుల మాటల తాలూకు 'ఎకో చాంబర్' ని దాటుకొని, క్షేత్ర స్థాయి రియాలిటీకి దగ్గరగా వస్తున్నారు. అంటే, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఈ పాదయాత్ర ద్వారా కూడగడుతున్నారు. యువగళం పాదయాత్ర ద్వారా ఈ మూడు లక్ష్యాలను చేరుకోవడంలో విజయం సాధించారు. ఈ మూడు లక్ష్యాలు నారా లోకేశ్‌ని నాయకుడిగా మరో మెట్టు ఎక్కించే సోపానాలే.ఈ లక్ష్యాలు సాధించడానికి లోకేశ్ ఒక కొత్త రాజకీయ వ్యూహాన్ని ఎంచుకున్నారు. అదే "కాన్‌ఫ్లిక్ట్, కన్‌ఫ్రంటేషన్" పద్ధతి. అంటే, ముందుగా స్థానిక వైఎస్‌ఆర్‌సిపి ఎమ్మెల్యేలపై ఆరోపణలు చేస్తూ ఆయన తిరుగుతున్న నియోజవర్గంలో సంఘర్షణ సృష్టిస్తూ వైఎస్సార్సీపీ శ్రేణుల ఆత్మవిశ్వాసం మీద దెబ్బకొడుతున్నారు. దీనితో అధికార వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఆత్మరక్షణలో పడుతున్నారు. దీంతోపాటు అప్పటి వరకు స్థానికంగా ఉన్న అధికారపార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల బండారం బట్టబయలు అవ్వడంతో ఈ అంశం ప్రజల్లో చర్చకు దారితీసి వైఎస్‌ఆర్‌సిపి ప్రతిష్ట ప్రజల్లో కోల్కోలేని విధంగా దెబ్బతింటోంది. నారాలోకేష్ చేపట్టిన ఈ వ్యూహం వల్ల అంతకుముందు వైఎస్సార్సీపీ ప్రభుత్వం కేసులు పెడతారని భయపడిన జనం, తెలుగుదేశం కార్యకర్తలు కూడా ధైర్యంగా అడుగు బయటపెడుతున్నారు. ఫలితంగా కేవలం పాదయాత్ర చేస్తున్న జిల్లాల్లోనే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా నాయకులు వైఎస్సార్సీపీ నాయకులపై సవాల్ విసురుతున్నారు.జనవరి 27 వ తేదీన చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గంలో "యువగళం" పాదయాత్ర ప్రారంభమైంది. చిత్తూరు జిల్లాలో అడుగడుగునా అడ్డంకులు ఎదుర్కొన్న లోకేశ్, తన పాదయాత్రను విజయవంతంగా రెండో దశలోకి తీసుకెళ్లారు. చిత్తూరు జిల్లాలో దాదాపు 5 నియోజకవర్గాల్లో పాదయాత్రకు తగినంత స్పందన రాలేదు. పెద్ద ఎత్తున ప్రజలూ, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొనలేదు. పైగా అక్కడ ప్రజల మాటలను బట్టి చూస్తే, ఒక రకంగా ఈ 5 నియోజకవర్గాల్లో యువగళం విఫలమైందనే చెప్పొచ్చు. కాగా, ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయమే, యువగళానికి పెద్ద మలుపు! ఆ విజయం టీడీపీ కార్యకర్తల్లో ఉత్సాహం పెరగడానికి కారణమైంది. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల విజయం తర్వాత అనంతపురం జిల్లాకు చేరిన పాదయాత్ర ప్రభావం



రెట్టింపయింది. టీడీపీ కార్యకర్తలు చురుకుగా యువగళం పాదయాత్రలో పెద్ద ఎత్తున భాగస్వాములవుతున్నారు."కాన్‌ఫ్లిక్ట్, కన్‌ఫ్రంటేషన్" పద్ధతిలో భాగంగానే ఎమ్మెల్యేలపై విమర్శల విల్లులు ఎక్కుపెడుతున్నారు నారా లోకేశ్. పాదయాత్ర చేస్తున్న నియోజకవర్గాల్లో ముందుగానే వైఎస్‌ఆర్‌సిపి ఎమ్మెల్యేల అవినీతి చిట్టా, వారిదందాలు పూర్తి వివరాలు తెప్పించుకుంటున్నారు. ఆ ఎమ్మెల్యేలు చేసిన అవినీతి, చేస్తున్న అన్యాయాలు, కబ్జాలు, దందాలపై బహిరంగసభల్లో వారిచిట్టాను బయటపెడుతూ అధికార వైఎస్‌ఆర్‌సిపి నేతలను చికాకు పరుస్తున్నారు. ఈ అంశాలతో అధికార వైఎస్‌ఆర్‌సిపి నేతలు వాటికి జవాబు చెప్పుకోవడానికే సమయం సరిపోతుంది.చిత్తూరు జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డిపై మాట్లాడాలంటేనే బయపడే నాయకులు ఉన్న ఆ జిల్లాలో వాటిని బేఖాతర్ చేస్తూ ఆయనపైనే విమర్శలు ఎక్కుపెట్టి "కాన్‌ఫ్లిక్ట్, కన్‌ఫ్రంటేషన్" కు తెరలేపారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డిని "పాపాల పెద్దిరెడ్డి" అని అభివర్ణించడంతో ఈ వ్యూహం మొదలైంది. ఆ తర్వాత ధర్మవరంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి భూ కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రభుత్వ భూములను పెద్ద ఎత్తున కబ్జా చేస్తున్నారన్నారు. ఆ తర్వాత 180 ఎకరాల ఇటినా భూములు బెంజ్ మంత్రి కాజేశారంటూ మంత్రి గుమ్మనూరు జయరాంపై కూడా పదునైన విమర్శలు చేశారు. ఇలా ప్రతి ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తుంటే, ఆత్మరక్షణలో పడుతున్న వైఎస్సార్సీపీ నాయకులు కనీసం తిప్పికొట్టడంలో విఫలమవుతున్నారు. ఇది తెలుగుదేశం కార్యకర్తల్లో ధైర్యం పెరగడానికి కారణమైంది. అందుకే, ఇన్నాళ్లు కలుగులో దాక్కున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు సైతం ఒక్కొక్కరు బయటికి వస్తున్నారు. అయితే, ప్రజల్లో సౌమ్యులుగా పేరున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి లాంటి నాయకులపై లోకేశ్ అవినీతి ఆరోపణలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలనీ, లేదంటే పార్టీకి లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని అనంతపురానికి చెందిన ఒక సీనియర్ తెలుగుదేశం నాయకుడు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.లోకేశ్ అనుసరిస్తున్న "కాన్‌ఫ్లిక్ట్, కన్‌ఫ్రంటేషన్" వ్యూహం కొత్తదేం కాదు. తెలంగాణలో వైఎస్‌ఆర్‌టిపి నాయకురాలు షర్మిలా కూడా తన పాదయాత్రలో స్థానిక నాయకులను విమర్శించడం మొదలుపెట్టారు. కానీ, అది పెద్ద దుమారాన్ని సృష్టించింది. అందుకు కారణం షర్మిలాకు తెలంగాణలో క్యాడర్ లేకపోవడమే! ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీకి బలమైన క్యాడర్ ప్రతీగ్రామంలో ఉండటం వల్ల లోకేశ్ వ్యూహం ఫలిస్తోంది. క్యాడర్‌ని యాక్టివేట్ చేస్తోంది. ఇది ఆయన సాధించిన విజయమే అయినప్పటికీ, స్థానిక ఎమ్మెల్యేలను తిట్టడం ఒకరోజుకు పరిమితం చేస్తే చాలని, ఆ పై నియోజకవర్గంలో తిరిగినన్నీ రోజులు స్థానిక సమస్యల్ని ఎత్తి చూపాలని, తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామో స్పష్టమైన ప్రణాళికలను ప్రకటిస్తే మేలని విద్యావంతులైన యువత అభిప్రాయపడుతోంది.అధికార వైఎస్‌ఆర్‌సిపి పై విపరీతమైన వ్యతిరేకత ఉన్నా... దాన్ని తమ ఖాతాలో వేసుకోవడానికి టీడీపీ నాయకులు క్షేత్ర స్థాయిలో కష్టపడుతున్నట్టు ఎక్కడా కనిపించడం లేదు. కార్యకర్తలు యాక్టివేట్ అయినంతగా, ఎమ్మెల్యే స్థాయి నాయకులు యాక్టివేట్ అవడం లేదు. క్షేత్రస్థాయిలో టిడిపి స్థానిక నాయకుల ఉనికే కనిపించకపోవడం దీనికి నిదర్శనం. క్షేత్ర స్థాయిలో టీడీపీ నాయకులు తిరిగేలా చేయడానికి వ్యూహం రచించాలని టిడిపికి చెందిన సామాన్యకార్యకర్తలు భావిస్తున్నారు. పాదయాత్ర తర్వాత యాత్ర శిబిరంలో స్థానిక నాయకులతో మాట్లాడుతూ వారితో ఆయన సాన్నిహిత్యం ఏర్పర్చుకునే ప్రయత్నం ఆయన చేస్తున్నారు. అక్కడే వాళ్లతో మాట్లాడుతూ నిజంగా క్షేత్ర స్థాయిలో చురుకుగా తిరుగుతున్నది ఎవరు? నాయకుల చుట్టూ తిరుగుతున్నది ఎవరు? అంటూ చురకలు కూడా వేస్తున్నారు. పాదయాత్ర వల్ల ఏ నియోజకవర్గంలో ఎవరు బలమైన నాయకులు అనే అవగాహన ఆయన తెచ్చుకుంటున్నారు. ఈ విషయంలో కోట్ల, జేసీ లాంటి పేర్లున్న రాజకీయ కుటుంబాలను కూడా లోకేశ్ మెప్పించగలిగారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నాయకులు జేసీ ప్రభాకర్ రెడ్డి లాంటివాళ్లే యువగళం పాదయాత్రను చూసి భావోద్వేగానికి గురయ్యారంటే, పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు.లోకేశ్ ఎక్కడా ఫలానా నియోజకవర్గం నుంచి ఈ సారి ఈ అభ్యర్థి పోటీ చేస్తాడని నోటి మాటగా చెప్పకపోయినా, ఆయనే అభ్యర్థులను కేటాయిస్తున్నట్టుగా తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు ప్రజల్లోకి సందేశం వెళ్తోంది. ధర్మవరంలో టీడీపీ అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్‌ని ప్రకటించారని ధర్మవరంలో, తెలుగుదేశం నాయకులు గుసగుసలాడుతున్నారు. ఇతర నియోజకవర్గాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు కనపడ్డాయి. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడిని కాదనీ, ఈ పని నారా లోకేశ్ చేస్తే తప్పని కొంతమంది తెలుగుదేశం సీనియర్ నాయకులు ఈ చర్యలను తప్పుపడుతున్నారు. ఈ చర్యలు తెలుగుదేశం పార్టీకి నష్టం చేస్తుంది, కాబట్టి... ఆయన ఈ విషయంపై అప్రమత్తంగా వ్యవహరించాలని లేదంటే యువగళం పాదయాత్ర కాస్త, పార్టీ టికెట్స్ కేటాయింపులు ప్రాధన్యతగా సాగుతున్నట్లు ప్రతికూల సంకేతాలు ప్రజలకు, నేతలకు వెళ్తాయని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు భావిస్తున్నారు.గార్లెదిన్నె మండలం జంబులదిన్నెలో నిర్వహించిన 'రైతన్నతో లోకేశ్' కార్యక్రమం అంతా కృత్రిమంగా జరిగింది. అక్కడ మంచాలు, ఇతర సెట్టింగ్స్ చూస్తే అదొక మార్కెటింగ్ ఈవెంట్ లాగా అనిపించింది తప్పా, సహజంగా రైతుల కోసం చేసినట్టుగా ఎక్కడా కనిపించలేదు. ఇలాంటి విషయాల్లో టిడిపికి సహకరిస్తున్న స్ట్రాటజి సంస్థ జోక్యం చేసుకోకపోతేనే కార్యక్రమం సహజంగా సాగుతుందని రాయదుర్గం నుంచి వచ్చిన ఒక సీనియర్ తెలుగుదేశం నాయకుడు అభిప్రాయపడ్డారు. స్ట్రాటజి సంస్థ ప్రతీ అంశంలో తలదూరుస్తున్నారని, తాము ఈ స్ట్రాటజి సంస్థ ప్రతినిధులతో ఇబ్బందులు పడుతున్నామని సీనియర్ మంత్రులుగా పనిచేసినవారు, మూడునాలుగు సార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నికయిన నాయకులు వ్యాఖ్యానిస్తున్నారంటే, స్ట్రాటజి సంస్థ కారణంగా నాయకులు ఎంత ఉక్కపోతకు గురవుతున్నారో స్పష్టమౌతోంది.'రైతన్నతో లోకేశ్' కార్యక్రమానికి యాంకరింగ్ చేసిన ప్రొఫెసర్ ప్రజలను ఆకట్టుకోలేకపోయారు. ఆయన అడిగిన ప్రశ్నలు ఆసక్తికరంగా లేకపోగా, ఆయనను ఇబ్బంది పెట్టే విధంగా 'మీరు రైతులాగా కష్టపడతారా? మీ కొడుకు దేవాన్ష్ రైతు అవుతానంటే ఏం సలహా ఇస్తారు?' అని తికమకపెట్టారు. ఈ కార్యక్రమంలో కొంతమంది రైతులకు కూడా ప్రశ్నలు అడిగే అవకాశం ఇచ్చారు. అయితే ఏ రైతు ఏ ప్రశ్న అడగాలో ముందే స్క్రిప్ట్ నిర్ణయించారు. గుత్తి మండలం కేతిపల్లికి చెందిన ఒక రైతుతో మాట్లాడుతున్నప్పుడు తనకు ఒక ప్రశ్న ఇచ్చి, ఆ ప్రశ్న అడగడానికి తనను ఎంపిక చేశారని చెప్పారు. సహజంగా రైతులతో, రైతే యాంకరింగ్ చేస్తూ నిర్వహించాల్సిన 'రైతన్నతో లోకేశ్' కార్యక్రమాన్ని ఈవెంట్ మేనేజ్ మెంట్ వాళ్లు, స్క్రిప్ట్ ప్రకారం నిర్వహించినట్టు కొట్టొచ్చినట్టు కనపడిరది. ఏదైనా అడుగుదామని వచ్చిన రైతులకు నిరాశే ఎదురైంది.లోకేశ్ ప్రసంగాల్లో చాలావరకు మార్పు వచ్చింది. మునపటితో పోలిస్తే ఆయన ప్రసంగాల్లో పరిపక్వత కనిపిస్తోంది. తన ప్రసంగాల్లో చాలాసార్లు 'బాబుగారే సీఎం' అని గుర్తు చేయడం వల్ల లోకేశ్‌ని మెచ్చుకునేవాళ్ల సంఖ్యతో పాటు ఆయన విశ్వసనీయత కూడా పెరుగుతోంది. రాష్ట్రముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని విమర్శిస్తున్నప్పుడు కూడా ప్రతిసారి "రెడ్డి" అనడం వల్ల "రెడ్డి సామాజిక వర్గం" మానసికంగా దూరమయ్యే ప్రమాదాన్ని ఆయన పసిగట్టినట్టున్నారు. అందుకే, తన ప్రసంగాల్లో అంతకుముందులాగా "జగన్ రెడ్డి" అనకుండా, 'జగన్ మోహన్, దొంగ మోహన్' అంటూ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ముస్లింలలో ఆకట్టుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు.ప్రసంగాలలో ప్రస్తావిస్తున్న అంశాలు మెరుగ్గా ఉంటున్నప్పటికీ, భాష విషయంలో ఇంకా తప్పులు దొర్లుతున్నాయి. అదీగాక, ఎవరో రాసిచ్చింది బట్టీపట్టి వచ్చి మాట్లాడినట్టుగా ఆయన ప్రసంగాల్లో గ్రాంథిక పదాలు దొర్లుతున్నాయి. ముఖ్యంగా బహిరంగ సభల్లో వింటున్న వాళ్లకు ఆయన మాటలు సొంపుగా అనిపించడం లేదు. కానీ, ప్రయివేట్‌గా మాట్లాడేటప్పుడు లోకేశ్ చాలా బాగా మాట్లాడతారని, తమతో మాట్లాడిన భాషనే సభల్లోనూ మాట్లాడితే ప్రజలను తన మాటలతో అద్భుతంగా ఆకట్టుకోగలరని తెలుగుదేశం నాయకులు నమ్మకంగా చెప్తున్నారు. అలాగే, స్థానిక చరిత్ర తెలుసుకొని, తన ప్రసంగాల్లో చరిత్రను ప్రస్తావిస్తే ఇంకా ఎక్కువగా ప్రజలకు కనెక్ట్ అవ్వొచ్చనే కర్నూల్‌కి చెందిన పొలిటికల్ సైన్స్ లెక్చరర్ అభిప్రాయపడ్డారు.యువగళంలో కేవలం యువతకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సీనియర్స్‌ని అంతగా పట్టించుకోవడం లేదని కొంతమంది సీనియర్ టిడిపి నాయకులు వాపోతున్నారు. లోకేశ్ పక్కన పెద్ద నాయకులే తప్ప స్థానిక నాయకులకు, సీనియర్ నాయకులకు నడిచే అవకాశం ఇవ్వడం లేదని బాహాటంగానే తమ గోడను వెళ్లబోసుకుంటున్నారు. అలాగే పాదయాత్ర చేస్తున్నప్పుడు ఎక్కువగా "సైకో పోవాలి, సైకిల్ రావాలి" పాట వేస్తున్నారు. ఈ పాటతో పాటు నాడు ఎన్టీఆర్ చైతన్య రథం వస్తుంటే, ఉర్రూతలూగించిన 'చేయేత్తి జై కొట్టు తెలుగోడా, మా తెలుగు తల్లికి మల్లేపూవు దండ' పాటలు కూడా వేయాలని ములిగుండంలో భాస్కర్ రెడ్డి అనే ఒక సీనియర్ కార్యకర్త అభిప్రాయపడ్డారు. ఇది ఎన్టీఆర్ శత జయంతి సంవత్సరం కూడా కాబట్టి, ప్రతి సభలో ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు "ఎన్టీఆర్"ని లోకేశ్ గుర్తు చేస్తే సబబుగా ఉంటుందని పాతతరం టిడిపి నాయకులు అభిప్రాయపడ్డారు. సీనియర్ నాయకులను దూరం పెడుతున్నారనే భావన వారిలో పెరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా యువగళం పాదయాత్ర నిర్వాహకులదే.టీడీపీ ఏర్పడినప్పటనుంచీ "బీసీ" లే ఆ పార్టీకి వెన్నెముక. ఇప్పుడు పాదయాత్రకు తరలివస్తున్న వారిలో కూడా సింహాభాగం బీసీలదే. పసుపు జెండా పట్టుకొని రోడ్డెక్కుతున్న వాళ్లలో ఎక్కువ మంది బీసీలే ఉన్నట్లు స్పష్టం కనబడుతోంది. 2019 ఎన్నికల్లో బీసీలు వైఎస్సార్సీపీ వైపు నిలబడటం వల్లే గెలుపు వారిని వరించింది. కాబట్టి, ఈ సారి బీసీలను ఆకట్టుకోవాలంటే, కేవలం మాటలతో సరిపెట్టకుండా, బీసీల కోసం ప్రత్యేక పథకాన్ని స్పష్టంగా ప్రకటిస్తేనే టీడీపీకి పూర్వవైభవం వస్తుందని ఆ దిశగా ముందడుగు వేయాలని అనంతపురం జిల్లాకు చెందిన సీనియర్ టిడిపి నాయకులు అభిప్రాయపడ్డారు. యువగళం పాదయాత్రలో టిడిపితోటే బీసీలకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని, పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు తమ మనస్సులో మాటను పంచుకున్నారు.యువగళం పాదయాత్రలో ముఖ్యంగా 'సెల్ఫీ విత్ లోకేశ్' కార్యక్రమం ఆకట్టుకుంటోంది. చాలామంది ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. తమ నాయకుడిని ప్రజలకు మరింత దగ్గర చేసే ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్న ఆయన టీం ని మెచ్చుకోవాల్సిందే. అయితే, పాదయాత్రలో భాగంగా రోజూ వివిధ సామాజికవర్గాల ప్రజలతో మాటమంతీ, భేటీల్లాంటి కార్యక్రమాలు చేపడుతున్నా... నడిచేటప్పుడు కేవలం నడుచుకుంటూ వెళ్తున్నారు కానీ, తమ సమస్యలు వినడం లేదని వివిధ గ్రామాల ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పైగా ఆయన తీసుకుంటున్న వినతులను ఏం చేస్తున్నారో తమకు తెలియాలని , ప్రతిస్పందన ఉండటం లేదని హిందూపురం నుంచి వచ్చిన ఒక రైతు వాఖ్యానించాడు. మహిళలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా అవకాశం దొరకడం లేదంటున్నారు. కనీసం పక్కన నిలబడే అవకాశం ఇవ్వడం లేదంటున్నారు. ముందుగానే ప్లాన్ చేసిన సెలెక్టడ్ ఇంటారక్షన్స్ కన్నా, సహజంగా అందరితో మాట్లాడాలని వెంకటాపురంలో అలివేలు అనే మహిళా సంఘం సభ్యురాలు చెప్పింది. కేవలం యువకులే కాకుండా అన్ని వర్గాలతో కలిసి నడిస్తేనే ఈ యువగళం సకల జనుల గళమవుతుంది!

## కొలువుదీరేందుకు సిద్ధమవుతోన్న రాష్ట్ర సచివాలయం

**హైదరాబాద్ :**

ఈనెల 30న ప్రారంభించడమే కాకుండా... ఆ రోజు నుంచే కార్యకలాపాలు ప్రారంభం కావాలని సీఎం కేసీఆర్ ఆదేశించిన నేపథ్యంలో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ అధికారులు కొలువుదీరేందుకు రాష్ట్ర సచివాలయం సిద్ధమవుతోంది. కొత్తగా నిర్మించిన సచివాలయాన్ని కేవలం ఆరు రోజుల గడువు మాత్రమే ఉండటంతో.. సచివాలయ భవనంలోని ముఖ్యమంత్రి చాంబర్, సంబంధిత కార్యాలయం, పేషీని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. సందర్శకుల కోసం ప్రత్యేక హంగులతో కూడిన చాంబర్‌ను సైతం సిద్ధం చేశారు. శాఖల వారిగా గదులను ఎలా విభజించాలన్న దానిపై కసరత్తు కొనసాగుతోంది. ఇదిలా ఉండగా.. శాఖలకు చెందిన మంత్రుల చాంబర్, దాని పక్కనే సంబంధిత శాఖ కార్యదర్శులు, ఇతర సిబ్బందికి



చెందిన చాంబర్లను ఒకేచోట ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక శాఖకు సంబంధించిన వ్యవహారాలన్నీ.. ఒకే చోట ఉంటే.. ఫైళ్ల క్లియరెన్స్, అధికారులతో తరచూ సమావేశం కావడం, శాఖకు చెందిన వ్యవహారాలను క్షణాల్లో చక్కదిద్దే అవకాశం ఉంటుందని సీఎం కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది. ఆ దిశగానే మంత్రులు, వారికి సంబంధించిన కార్యదర్శులకు చాంబర్లు, గదులను కేటాయించనున్నారు.

## పంట నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి

**జగిత్యాల,**

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని, గత మార్చిలో వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులకు హామీ ఇచ్చిన సీఎం మాట నిలబెట్టుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రాజన్న కోరారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో విడుదల చేసిన ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రైతన్నలు పూర్తిగా నష్టపోయారని మహంకాళి రాజన్న ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయిన రైతులందరికీ యుద్ధప్రాతిపదికన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే వ్యవసాయ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం 24 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల నగదుతోపాటు వచ్చే సీజన్లో పూర్తి సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు



అందించాలని రాజన్న ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అలాగే ఇండ్లు దెబ్బతిన్న వారికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. పిడుగుపాటుతో చనిపోయిన కుటుంబాలకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అలాగే గత మార్చిలో కురిసిన వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరాకు 10 వేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చారని ఆ మాటను వెంటనే నిలబెట్టుకోవాలని మహంకాళి రాజన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అక్కినపెల్లి కాశీ నాథం, బత్తుల కొండయ్య యాదవ్, కొండ శ్రీధర్, కోయ బాలకృష్ణ, నక్క లక్ష్మణ్, జున్ను మల్లయ్య, మాగ్గిడి గంగాధర్,గంగారెడ్డి, ఒరుగంటి భార్గవ్ రామ్, విజయ్ కుమార్ లు ఉన్నారు.

# దీపావళి కానుకగా అయలాన్' విడుదల

శివకార్తికేయన్, రకుల్ ప్రీత్ సింగ్ జంటగా రూపొందుతోన్న పాన్ ఇండియా సినిమా 'అయలాన్'. ఆర్. రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. కెజెఆర్ స్టూడియోస్, 24ఎఎం స్టూడియోస్ పథకాలపై కోటపాడి జె. రాజేష్, ఆర్.డి. రాజా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆస్కార్ పురస్కార గ్రహీత, లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. 'అయలాన్' అంటే 'ఏలియన్' అని అర్థం.

'అయలాన్' ఫస్ట్ లుక్ చూస్తే... శివకార్తికేయన్, పక్కన ఏలియన్ ఉంటుంది. సౌత్ ఇండియాలో ఈ తరహా సినిమా రావడం ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. ఇంతకు ముందు కొన్ని సైన్స్ ఫిక్షన్ మూవీస్ వచ్చాయి. అయితే, ఇటువంటి ఏలియన్ ఓ ప్రధాన పాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రాలేదు.

దీపావళి కానుకగా 'అయలాన్'ను ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నట్లు నిర్మాత కోటపాడి జె. రాజేష్ తెలిపారు. ఈ ఏడాది నవంబర్‌లో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కోటపాడి జె. రాజేష్ మాట్లాడుతూ "మేం ఎంతో ప్రేమతో, మనసుపెట్టి చేసిన చిత్రమిది. ఈ జర్నీలో మాకు కొన్ని కష్టాలు ఎదురైనప్పటికీ ధైర్యాన్ని కోల్పోలేదు. పట్టుదలతో సినిమా చేశాం. ఇప్పుడు విడుదల తేదీ అనౌన్స్ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మాకు ఎంతో మద్దతు ఇస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. వాళ్ళ అంచనాలకు మించి సినిమా ఉంటుంది" అని చెప్పారు.



సైన్స్ ఫిక్షన్ ఫిలిమ్స్, అందులోనూ ఏలియన్స్ నేపథ్యంలో తీసే సినిమాలు అంటే విజువల్ ఎఫెక్ట్స్ వర్క్ ఎక్కువ ఉంటుంది. క్వాలిటీ గ్రాఫిక్స్ కోసం చాలా కష్టపడ్డారు. 'అయలాన్'లో 4500లకు పైగా వీఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయని, ఇండియన్ సినిమా హిస్టరీలో ఎన్ని వీఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్న ఫుల్ లెంగ్త్ లైవ్ యాక్షన్ సినిమా ఇదేనని చిత్ర బృందం తెలియజేసింది. పలు సూపర్ హిట్ హాలీవుడ్ సినిమాలకు విజువల్ ఎఫెక్ట్స్ అందించిన ఫాంటమ్ ఎఫ్ఎక్స్ కంపెనీ 'అయలాన్'లో ఏలియన్ సహా ఇతర గ్రాఫిక్స్ వర్క్ చేసింది. పాన్ ఇండియా సినిమాలో ఇన్ని వీఎఫ్ఎక్స్ షాట్స్ ఉండటం ఇదే తొలిసారి, పర్ఫెక్షన్ కోసం ప్రయత్నించడంతో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ కోసం ఎక్కువ సమయం పట్టిందని చిత్ర బృందం తెలిపింది.

తెలుగులో 'చంద్రలేఖ', 'ప్రేమతో రా', 'కేశవ' చిత్రాల్లో నటించిన ఇషా కొప్పికర్, ఈ సినిమాలో ఓ ప్రధాన పాత్ర పోషించారు. 'సర్దార్ గబ్బర్ సింగ్' ఫేమ్ శరద్ కేల్కర్ మరో పాత్ర చేశారు. సీనియర్ హీరోయిన్ భానుప్రియ, యోగిబాబు, కరుణాకరన్, బాల శరవణన్ తదితరులు ఇతర తారాగణం.

ప్రముఖ సినిమాటోగ్రాఫర్, ఇటీవల మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ ఫాదర్' సినిమాకు పని చేసిన నీరవ్ షా 'అయలాన్'కు వర్క్ చేశారు. ఈ సినిమాకు రూబెన్ ఎడిటర్. ఇంకా ఈ చిత్రానికి పోస్టర్ డిజైన్ : గోపి ప్రసన్న, ప్రొడక్షన్ డిజైన్ : టి. ముత్తురాజ్, వీఎఫ్ఎక్స్ : బిజోయ్ ఆర్పుతరాజ్ (ఫాంటమ్ ఎఫ్ఎక్స్), కాస్ట్యూమ్ డిజైన్ : పల్లవి సింగ్, నీరజా కోన, కొరియోగ్రఫీ : గణేష్ ఆచార్య, పరేష్ శిరోద్కర్, సతీష్ కుమార్, సంగీతం : ఏఆర్ రెహమాన్, నిర్మాతలు : కోటపాడి జె. రాజేష్, ఆర్.డి. రాజా, దర్శకత్వం : ఆర్. రవికుమార్.

# ఆర్ నారాయణ మూర్తి "యూనివర్సిటీ"

శ్రీ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ; స్నేహ చిత్ర పిక్చర్స్ - "యూనివర్సిటీ" చిత్రం సెన్సార్ పూర్తి అయింది .అతి త్వరలో ఆడియో రిలీజ్ చేసి త్వరలోనే ఈ చిత్రాన్ని విడుదల జేస్తాం. 10వ తరగతిలో పేపరు లీకేజీలు - గ్రూపు 1-2 లాంటి ఉద్యోగ పరీక్షల్లోనూ పేపరులీకేజీలు ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్ ఏం కావాలి ? నిరుద్యోగుల జీవితాలు ఏమైపోవాలి ? లంబకోణాలు నేర్పిన వాళ్ళే కుంభకోణాలు జేస్తూ ఉంటుంటే రెక్కలు తెగిన జాఇన పావురాలు విలవిల కోట్టుకుంటూ ఊపిరాడక గింజు కుంటుంటే ఈ విద్యావ్యవస్థ, ఈ ఉద్యోగవ్యవస్థ నిర్వీర్యం కావాలా? కాకూడదు. మనది నిరుద్యోగ భారతం కాదు. ఉద్యోగ భారతం కావాలి అని చాటి చెప్పే చిత్రమే ఈ "యూనివర్సిటీ"పాటలు - గద్దర్ - నిస్సార్ - మోటపలుకులు రమేష్ - వేల్పుల నారాయణ. గాయకులు - గద్దర్ - సాయిచరణ్ - గోస్కుల రమేష్ - పల్లె నరసింహం

నటీనటులు - ఆర్. నారాయణ మూర్తి మరియు నూతన తారాగణం.



# 'రామబాణం' పాట లాంచ్

మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో వస్తున్న 'రామబాణం'తో హ్యాట్రిక్ ని పూర్తి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సినిమాని ప్రమోట్ చేయడానికి మేకర్స్ సరైన స్ట్రాటజీలతో ముందుకు వెళుతున్నారు. మొదటి రెండు పాటలకు, ట్రైలర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రోజ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ గత బ్లాక్ బస్టర్ 'ధమాకా' హీరోయిన్ శ్రీలీల 'రామబాణం' థర్డ్ సింగిల్ లిరికల్ వీడియోని లాంచ్ చేశారు. మిక్కీ జె మేయర్ ఈ పాటని మెస్మరైజింగ్ ట్రాక్ గా కంపోజ్ చేశారు. ఇటు మెలోడి అటు బీట్ రెండిటిని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తూ... మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా ఈ పాటని స్వరపరిచారు.



తను ఇష్టపడే అమ్మాయి అందంపై హీరో ప్రశంసలు కురిపించే పాటకు శ్రీమణి సాహిత్యం అందించారు. రితేష్ జి రావు ప్లజంట్ వాయిస్ పాటకు అదనపు ఆకర్షణ తెచ్చింది. కోల్‌కతా నేపథ్యంలో సాగే ఈ పాటలో విజువల్స్ కూడా చాలా ఆహ్లాదకరంగా ఉన్నాయి. గోపీచంద్, డింపుల్ హయాతి అందంగా కనిపించారు. దినేష్ కుమార్ పాటకు కొరియోగ్రఫీ అందించారు.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.

భూపతి రాజా ఈ చిత్రానికి కథను అందించగా, వెట్రి పళని స్వామి కెమరామెన్ గా పని చేస్తున్నారు. మధుసూదన్ పడమటి డైలాగ్స్ అందించగా, ప్రవీణ్ పూడి ఎడిటర్ గా పనిచేస్తున్నారు.

జగపతి బాబు, ఖుష్బు ముఖ్య తారాగణంగా నటిస్తున్న ఈ చిత్రంలో సచిన్ ఖేడేకర్, నాజర్, అలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిషోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

మే 5న ఈ చిత్రం భారీస్థాయిలో విడుదల కానుంది.

తారాగణం: గోపీచంద్, డింపుల్ హయతీ, జగపతి బాబు, ఖుష్బు, సచిన్ ఖేడేకర్, నాజర్, అలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిషోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా

# స్పై థ్రిల్లర్ గా వస్తున్న 'ఏజెంట్' ని బ్లాక్ బస్టర్ చేస్తారు

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్ రెడ్డిల క్రేజీ స్టైలిష్ స్పై యాక్షన్ ఎంటర్ టైనర్ 'ఏజెంట్' ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కు సిద్ధంగా ఉంది. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఏజెంట్ ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో భారీ అంచనాలని పెంచింది. ఏప్రిల్ 28న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా వరంగల్ లో ఏజెంట్ మాసీవ్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. అగ్ర హీరో అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే అరూరి రమేష్ ఈ వేడుకలో పాల్గొన్నారు.



ప్రీ రిలీజ్ ఈవెంట్ లో అగ్ర హీరో అక్కినేని నాగార్జున మాట్లాడుతూ... వరంగల్ పోరాటాలకు అడ్డా. వీరత్వానికి ఇంటి పేరు.. వైల్డ్ వరంగల్. మా అందరికీ మీరంటే పిచ్చి. తెలుగు సినిమా ప్రేక్షకులు చాలా గొప్పవాళ్ళు సినిమాలంటే ప్రేమచూపిస్తారు.. ఒక కొత్త జోనర్ తో ఒక మంచి సినిమా ఇస్తే దాన్ని బ్లాక్ బస్టర్ చేసి తీరుతారు. ఇప్పుడు దర్శకుడు సురేందర్ రెడ్డి గారు అదే కొత్త జోనర్ తో ఒక చక్కటి సినిమా, థ్రిల్లింగ్ సినిమా, స్పై సినిమా మీ ముందు పెడుతున్నారు. అందుకే ఇది బ్లాక్ బస్టర్ అవుతుందని నేను అనుకుంటున్నాను. నేను సినిమా చూడలేదు, కథ వినలేదు. కానీ అఖిల్ ఇంట్లో చెబుతుంటే వినేవాడిని. బ్లాక్ బస్టర్ అవ్వడానికి కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఇందులో వున్నాయి. సురేందర్ రెడ్డి గారు ఎన్నో బ్లాక్ బస్టర్స్ తీశారు. అలాగే అనిల్ సుంకర గారు ఎక్కడా వెనకడుగు వేయకుండా ఎంతో ఖర్చు పెట్టి ఈ సినిమా తీశారు. మీరు స్టన్నింగ్ విజువల్స్ చూస్తారు. సాక్షి బ్యూటీఫుల్ హీరోయిన్. తనకి చాలా మంచి భవిష్యత్ వుండాలి. సూపర్ స్టార్ మమ్ముట్టి గారు కథ ఓప్పుకున్నారంటే అది మాములుగా వుండదు. ఆయన సినిమా ఒప్పుకున్నారని తెలిసి, ఖచ్చితంగా ఈ సినిమా అఖిల్ కి పెద్ద హిట్ అవుతుందని ఆనందపడ్డాను. ఇటివలే మమ్ముట్టి గారి మాతృమూర్తి ఫాతిమా గారు కన్నుమూశారు. ఫాతిమా గారి ఆత్మకి శాంతి చేకూరాలి. మమ్ముట్టి గారు ఎంత అంకితభావం కలిగిన నటుడు అంటే.. ఇంత కష్టకాలంలో కూడా డబ్బింగ్ ఫినిష్ చేసి విడుదలకు రెడీ చేశారు. వారికి కృతజ్ఞతలు. ఇక వైల్డ్ సాలా గురించి మాట్లాడాలి (నవ్వుతూ) వాడి ఎనర్జీ మీరు ఇప్పుడు చుస్తున్నారు, మేము చిన్నప్పటి నుంచి చూస్తున్నాం. పొట్టలో ఉన్నపుడే వాళ్ళ అమ్మని చాలా ఇబ్బంది పెట్టాడు. తనకి ఏడాదిన్నర వున్నప్పుడు రెస్ట్ లెస్ గా పరిగెత్తేవాడు. అంత చిన్నపిల్లలకి అలాంటి ఎనర్జీ వుండటం మేము చూడలేదు. డాక్టర్ దగ్గరికి తీసుకెళితే వీడిలో ఎనర్జీ వుంది, దాన్ని బయటికి లాగాలంటే నేలపై రోజుకో గంట సేపు పడుకోబెట్టండని చెప్పారు. సురేందర్ రెడ్డి గారు ఆ ఎనర్జీ అంతా తీసి సినిమాలో పెట్టారు. ఈ సినిమా కోసం అఖిల్ పడుతున్న కష్టం కళ్ళారా చూశాను. ఈ సినిమా బ్లాక్ బస్టర్ ఎందుకు అవుతుందో అంటే .. మా అక్కినేని అభిమానులు. మీరు చూపిస్తున్న ప్రేమ. ప్రతిభ, కష్టం ఉండొచ్చు. కానీ ప్రేక్షకులు, అభిమానులు మా వెనుక లేకపోతే సినిమా బ్లాక్ బస్టర్ అవ్వదు. మిమ్మల్ని చూస్తుంటే తప్పకుండా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందనిపిస్తుంది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి, మేయర్ గారికి, ఎంపీ గారికి, ఎమ్మెల్యే గారికి, అందరికీ కృతజ్ఞతలు." తెలిపారు




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950